జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 29 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 324 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## పట్టపగ్గాలు లేని బంగారం, వెండి ధరలు

పదివేలు పెరిగి 4లక్షలకు చేరిన వెండి

ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ

ముంబై,జనవరి28(ప్రజాజ్యోతి): బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు

మిగతా1 2లో..

## ఏసిబికి చిక్కిన నార్నూర్ ఎఇ శ్రీకాంత్ డిస్మిస్

వినీతికి పాల్పడితే కటకటాలే.. బ్లాక్ లిస్టులో వివరాలు

హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతం

హైదరాబాద్,జనవరి28(ప్రజాజ్యోతి): విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడి, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల అవుట్ సోర్సింగ్ అసిస్టెంట్

మిగతా 2లో..






# మేడారం.. భక్తజన సంద్రం



## మేడారం జాతరలో జనసందడి

### గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం

### భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

### భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

**మేడారం మహాజాతరలో తొలి ఘట్టం ఘనంగా ఆవిష్కృతమైంది. వనం వీడి జనం మధ్యకే వచ్చి వనదేవతలు గద్దెలపై కొలువుదీ రారు. డోలు వాయిద్యాల నడుమ కోలాహలంగా కన్నెపల్లి నుంచి బయలుదేరిన సారలమ్మ మేడారానికి చేరుకున్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజులు వైభవంగా గద్దెలపై కొలువుదీరారు.**





ములుగు,జనవరి 28(ప్రజాజ్యోతి): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం)

మిగతా 2లో..

## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం

పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి



ముంబై,జనవరి 28(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు

మిగతా 12లో..

## వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్

పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



న్యూఢిల్లీ,జనవరి28(ప్రజాజ్యోతి): దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి

మిగతా 2లో..

## రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

### పటాన్‌చెరులో మంత్రుల శంకుస్థాపన

సంగారెడ్డి,జనవరి28 (ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకట స్వామి

మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికల్లో సీఎం ప్రచారం

### 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి 28(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి

మిగతా 12లో..

## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ
- 30న స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం
- నేను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు
- అఫిడవిట్‌లో స్పీకర్‌కు వివరించిన దానం నాగేందర్




హైదరాబాద్,జనవరి28(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై

మిగతా 12లో..

# సంపాదకీయం

## బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఏ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.



# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

# మేడారం.. భక్తజన సంద్రం

మొదటిపేజీ తరువాయి..

సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్ఠించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



## చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు

హైదరాబాద్,జనవరి28(ప్రజాజ్యోతి): ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర-2026ను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టింది. మొత్తం రూ.251 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తి అయ్యి భక్తుల మన్ననలు పొందుతున్నాయ్. భక్తుల సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు మాఘ పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరకు 'తెలంగాణ కుంభమేళా'గా విశేష ఖ్యాతి ఉంది. లక్షలాది కాదు? కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతర ఈసారి పునర్నిర్మాణ పనుల వల్ల మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ప్రతి జాతర సందర్భంగా తాత్కాలిక వసతులతో సరిపెట్టిన పరిస్థితికి భిన్నంగా, ఈసారి వందల ఏళ్లపాటు నిలిచేలా పూర్తి రాతి కట్టడాలతో గద్దెల చుట్టు పునర్నిర్మాణం చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ ఆమోదంతోనే ప్రభుత్వం ఈ పనులకు శ్రీకారం చుట్టింది. గద్దెల విస్తరణకు మాత్రమే రూ.101 కోట్లు. సుమారు 4,000 టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా నిర్మించారు. 46 స్తంభాలతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గద్దె, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, జీవనశైలి, కోయ వంశ చరిత్రను శిల్పాల రూపంలో చెక్కించారు. 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా రూపొందించిన ఈ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్నతో పాటు ప్రకృతిలో మమేకమై జీవించే ఆదివాసుల జీవన వైవిద్యాన్ని ప్రతిభింబించే పులి, జింక, ఏనుగు, నెమలి వంటి వన్యప్రాణుల ప్రతిరూపాలు చెక్కించారు. సుమారు 750 కోయ ఇంటి పేర్లు, 7,000కు పైగా శిల్పాలు గిరిజన చరిత్రను భావితరాలకు తెలియజేసేలా రూపొందించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 60 అడుగుల నుంచి నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ, శాస్త్రీయ క్యూ లైన్లు, వాచ్ టవర్లు, సత్రాలు ఏర్పాటు చేశారు. ÷ార్కింగ్ సమస్య తలెత్తకుండా 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. తల్లుల ధర్శనానికి సకల ఏర్పాట్లు ? జనంరణ్యమైన ములుగు అటవీ ప్రాంతం మేడారం ఊ చేరే అన్ని రహదారులు వాహనాల రాకపోకలు, భక్తుల గుడారలతో ములుగు అటవీ ప్రాంతం. ముఖ్యం గా తాడ్వాయి మదలం గత నెల రోజుల నుండి రద్దీగా గా మారింది. జాతర ముఖ్య గట్టలు ప్రారంబమైనందున మేడారం జనారణ్యమైంది. గత జాతరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు హాజరవ్వగా, ఈసారి మూడు కోట్ల మంది వస్తారని అంచనా. గత నెల రోజుల నుండి దాదాపు 1 కోటి పైన భక్తులు సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ÷రిత్తం 21 శాఖల సమన్వయంతో 42,027 మంది అధికారులు, సిబ్బందిని విధులు నిర్వహిస్తున్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించారు. అన్నీ సెక్టార్ లకు వాకీ టాకీ లను ఏర్పాటు చేసి సెక్టార్ వారీగా ఏ ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తున్నారు. వైద్య సేవల కోసం 108 అంబులెన్సులు, బైక్ అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన ఆసుపత్రి ద్వారా ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తునారు. స్పెషలైస్డ్ డాక్టర్స్ మందులు అన్నీ అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక, ÷ాఆఖీఈ బృందాలు, జంపన్నవాగులో ఈతగాళ్లను మోహరించారు.

## పట్టపగ్గాలు లేని బంగారం, వెండి ధరలు

మొదటిపేజీ తరువాయి..

ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,00కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్లు ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండా లేక కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు.. ఇన్వెస్టర్ల నుంచి వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్' కూడా ధరలను ఆకాశానికి చేర్చుతోంది. నవంబర్ 2025 నాటి 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. పారిశ్రామిక వినియోగదారుల నుంచి వెండి డిమాండ్ 4 శాతం తగ్గిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు గుర్తుచేశారు. కానీ.. మరోపక్క ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్కెట్‌లో డిమాండ్ ఏకంగా 225 శాతం పెరిగింది. అంటే ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీలో మెజారిటీ వాటా పెట్టుబడిదారులదే అది పారిశ్రామిక డిమాండ్ కంటే ఎక్కువని



గుర్తించాలి. అంటే పరిశ్రమల కంటే రిటైల్ ఇన్వెస్టర్ల వల్లే సిల్వర్ రేట్ల బబుల్ క్రియేట్ అయ్యింది. వాస్తవానికి ఇన్వెస్టర్లు వెండి ఈటీఎఫ్-లను కొనుగోలు చేసినప్పుడు.. వెనుక ఉన్న ఫండ్ హౌస్‌లు భౌతికంగా వెండిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది ధరలను మరింత పెంచుతోందన్నమాట. ఇదంతా ఫోమో వల్ల క్రియేట్ అయిన అనవరసరపు రేట్ల ర్యాలీ అని నిపుణులు తేల్చి చెబుతున్నారు. వెండి ధరలు పెరుగుతున్నాయని ఇప్పుడు కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని హెచ్చరించారు. వెండికి ఒక భయంకరమైన చరిత్ర ఉందని.. గతంలో ధరలు పడిపోయినప్పుడు దాదాపు 80-90 శాతం విలువను కోల్పోయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ధరలను పైపైకి నెడుతున్నాయని హెచ్చరించారు. వెండి ధరలు ప్రస్తుతం ఒక మ్యాడ్నెస్ స్థితిలో ఉన్నాయని చెప్పవచ్చు. పారిశ్రామిక అవసరాల కంటే పెట్టుబడిదారుల అత్యుత్సాహమే ధరలను నడిపిస్తోంది. కాబట్టి ఈ దశలో వెండిని కొత్తగా కొనడం కంటే, మార్కెట్ గమనాన్ని పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీ రిస్క్ ఆధారంగా ఎంత వరకూ నష్టాన్ని తట్టుకోగలరో గమనించి లెక్కలు వేసుకుని ముందుకెళ్లాలని నిపుణులు చెబుతున్నారు.

## ఎసిబికి చిక్కిన నార్నూర్ ఎఇ శ్రీకాంత్ డిస్మిస్

మొదటిపేజీ తరువాయి..

ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ ను ఉద్యోగంలో నుంచి తొలగించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, భవిష్యత్తులో ఎక్కడా ఉద్యోగం రాకుండా వివరాలను బ్లాక్ లిస్టులో పెడుతున్నట్లు ప్రకటించారు. శ్రీకాంత్ గత ఏడాది మే నెల నుంచి విధులను నిర్వహిస్తూ మంగళవారం నాడు నార్నూర్ లో ఇందిరమ్మ లబ్దిదారుల నుంచి లంచం డిమాండ్ చేసి, రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. బిల్లుల విడుదల నిమిత్తం ఇండ్ల ఫోటోలు అప్ లోడ్ చేయడానికి అధికారులెవరైనా నిరాకరిస్తే, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా లబ్దిదారులే స్వయంగా ఫోటోలను అప్ లోడ్ చేసుకోవచ్చని ఎండి సూచించారు. లబ్దిదారులు తమ మొబైల్ ఫోన్ లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో తమ ఫోన్ నెంబరుతో లబ్దిదారుగా లాగిన్ అయిన తరువాత డ్యాష్ బోర్డులో వారికి సంబంధించిన వివరాలన్నీ కనిపిస్తాయి. ఇంటికి సంబంధించి 'క్యాప్చర్ స్టేజ్ వైజ్ ఫోటో గ్రాఫ్స్' అని ఇంటి నిర్మాణపు దశలు ఉంటాయి. అందులో గ్రౌండింగ్, బేస్ మెంట్ , వాలింగ్, శ్లాబ్ లెయిడ్ , కంప్లీషన్ అని ఉంటాయి. వాటిలో ఏ దశ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందో దానిపై క్లిక్ చేసి, ఆ దశకు తగినట్లుగా నిర్దేశిరచిన వివరాలను పొందుపరుస్తూ, ఇంటి ఫోటోలను తీసి లబ్దిదారులే స్వయంగా అప్ లోడ్ చేయవచ్చు. పేదలకు శాశ్వతమైన లబ్ది చేకూర్చే బృహత్తరమైన సంక్షేమ కార్యక్రమంలో అవినీతికి పాల్పడుతూ, లంచాలను డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎండి గౌతం స్పష్టం చేశారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న వారు జైలుకు వెళ్లడమే కాకుండా, తదుపరి వారికి ఎక్కడా ఉద్యోగాలు లభించవని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సిబ్బంది అయినా, డిప్యూటేషన్ పై వచ్చిన వారైనా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అయినా ,అవినీతికి పాల్పడితే కేసులు ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. ఈ అంశంలో ప్రజలకు ఏమైనా ఫిర్యాదులుంటే 1800 599 5991 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని కోరారు.

## డాక్యుమెంట్ పోయినది

నేను అనగా చిట్టెంపల్లి అనసూయ
న్యాయట గ్రామం నుండి శంకర్ పల్లి తహసిల్దార్ కార్యాలయంకి
బస్సులో వెళ్తుండగా బస్సులో డాక్యుమెంట్ పేపర్లతో కూడిన
బ్యాగు పోయినవి,రెడ్డిపల్లి రెవెన్యూ గల శ్రీనివాస కాలనీ
సర్వే నెంబర్.110ఆ1/1/1ఆ,110ఆ2/1,110ఆ1/1/1ఆ,
110ఆ2/2 110
ఫ్లాట్ నంబర్ 02 చదరపు,127, ఫోన్ నెంబర్ ,9703601689

## ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**పాల్గొన్న మండల నాయకులు, సర్పంచులు**



**నేరడిగొండ జనవరి 28 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో ప్రముఖ ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతులమీదుగా నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రజా జ్యోతి ప్రముఖ దినపత్రిక నిర్వాహకులను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెలికి తీసి నిజాయితీగా రాయడంలో పత్రికలు ఎంతో శ్రమిస్తాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియజేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజా జ్యోతి వంటి పత్రికలు ప్రభుత్వ మరియు ప్రజల మధ్య వారధిలా పనిచేస్తూ,ప్రజల గొంతుకగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలను సేకరించి, ప్రభుత్వానికి తెలియజేయడం. ద్వారా పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లడంలో దినపత్రికలు కీలక బాధ్యత వహిస్తుందని స్పష్టం చేశారు. ఇందులో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిటిసి వార్డు సభ్యులు - చంద్రశేఖర్, పలు గ్రామాల సర్పంచులు, సవర్గాన్ సర్పంచ్ జాదవ్ కళ్యాణి - మహేందర్, కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మండల్ నవీన్ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**- పటిష్ట ఏర్పాట్ల పట్ల సంతృప్తి**



**ఖానాపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మొదటి రోజు ఖానాపూర్ నామినేషన్ కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం పరిశీలించిన నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఖానాపూర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ హెల్ప్ డెస్క్ లతోపాటు కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్ట ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి లిలిఎస్పీ జానకి షర్మిల వెల్లడి. జిల్లాలో గల ఖానాపూర్ నిర్మల్ బైంసా మున్సిపాలిటీ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ జానకి షర్మిల అన్నారు ఎన్నికల విధుల నిర్వహణకు అప్పగించిన పనులను సంబంధికులు తూచా తప్పకుండా పాటించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఖానాపూర్ మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను రెండు కౌన్సిలర్ వార్డులకు ఒకటి చొప్పున ఆరు నామినేషన్ కేంద్రాలను రెండు హెల్ప్ డెస్కును ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తెలిపారు ఈ కేంద్రాల పర్యవేక్షణలో మండల తాసిల్దార్ సుజాత రెడ్డి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ శాంతి భద్రతల భాగంగా సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ పూర్తిస్థాయి బందోబస్తును కార్యాలయం వెలుపల ఆవరణలో ఏర్పాటు చేశారు.

## మున్సిపాలిటి పదవులలో ఎస్టీలకు తీవ్ర అన్యాయం

**- లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్**



**నేరడిగొండ జనవరి 28(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బల్దియా ఎన్నికల్లో రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలో ప్రభుత్వం విడుదల చేసిన ( జి ఓ ఎంఎస్ నంబర్14, 13-01-2026) ప్రకారం ఎస్టీలకు ఏడు చైర్మన్ పదవులు రావాల్సి ఉండగా కేవలం ఐదు పదవులు మాత్రమే కేటాయించడం జరిగింది. దీనివల్ల రాష్ట్రంలోని ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లైవ్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్, ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో మొత్తం 2,996 వార్డులు ఉండగా, అధికారిక లెక్కల ప్రకారం ఎస్టీలకు లకు 180 వార్డులు కేటాయించారు. ఇది 6 శాతం. 2011 జనగణన ప్రకారం జనాభా వార్డుల్లో 5.8% శాతం, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం రావలసిన చైర్మన్ పోస్టుల్లో కేవలం 4.13 శాతం మాత్రమే ఇవ్వడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని. ఈ అన్యాన్ని ఎవరు పూడుదురో ప్రభుత్వము ఆలోచించాలని అన్నారు. ధర్మంగా రావాల్సిన వాట ప్రకారం 7 చైర్మన్ లు రావాల్సిన అవసరం ఉంది. అని తెలియ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం లో ఉన్న గిరిజన నాయకులు ఆలోచించి. రిజర్వేషన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేనియెడల గిరిజన నాయకులే బాధ్యత వహించాలి లేకుంటే జాతి ద్రోహులుగా గా మిగులుతారు.అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇంచార్జ్ రాథోడ్ పాండు లైవ్ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ సందీప్ రాథోడ్ లైవ్ మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు సమక్షంలో బిజెపిలో చేరికలు



**ఖానాపూర్ జనవరి 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్‌ఆధ్వర్యంలోఖానాపూర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ సమక్షంలో నల్ల రంజిత్ తో పాటు ఆ అనుచరులు 20 మంది కార్యకర్తలతో బీజేపీ లో బుధవారం చేరారు. ఈ సందర్భంగా రితీష్ రాథోడ్ మాట్లాడుతూ వివిధ సర్వేల ద్వారా ఇప్పటికే ఖానాపూర్ మున్సిపాలిటీ పీఠం బిజెపి కైవసం చేసుకుంటుందని అన్ని సర్వేలు తెలపడం విశేషం అన్నారు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఖానాపూర్ అన్ని వార్డులలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్ల రవీందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, ఇసగంధుల నారాయణ, తిరుమల్, రాజ్ కుమార్, పవన్, మురళి, అజయ్, విరితోపాటు నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (ప్రజాజ్యోతి) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్, జిల్లా పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు ప్రక్రియపై ఎటువంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ సిబ్బంది నివృత్తి చేయాలని తెలిపారు. అనంతరం నామినేషన్ స్వీకరణ కేంద్రాలు పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ దాఖలు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన అన్ని ఫారములు, రిజిస్టర్ లను జాగ్రత్తగా పూరించాలి అని తెలిపారు. అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు నామినేషన్ల స్వీకరణకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ వేసేవారికి సహాయపడాలని అన్నారు. తగినన్ని కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నామినేషన్లు స్వీకరించే అధికారులతో మాట్లాడుతూ, ఎక్కడకూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ప్రతిరోజు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలని తెలిపారు. ఈ నామినేషన్ కేంద్రం తనిఖీలో ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి హెల్ప్ లైన్ ఏర్పాటు :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఫిర్యాదుల స్వీకరణ కొరకు జిల్లాలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. 9100577132 నంబరు ను సంప్రదించడం ద్వారా మున్సిపల్ ఎన్నికలపై ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కొరకు హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్**

# రావు నివాసానికి విచ్చేసిన మంత్రి జూపల్లి





**మంచిర్యాల, 28, జనవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక అండ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం విచ్చేశారు మంత్రి జూపల్లి కృష్ణారావుకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికిన శాలువలతో సత్కరించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ల గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు మాట్లాడారు. మంచిర్యాల కార్పొరేషన్‌లోని 60 డివిజన్ స్థానాల్లో, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ లోని 15 కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీచే ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై ఇమ్రాన్ ఖాన్

**సన్మానించిన సర్పంచ్ - ఉప సర్పంచ్**




**నేరడిగొండ జనవరి 28 (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేరడిగొండ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కి కుమారి గ్రామ సర్పంచ్ - ఉప సర్పంచ్, డాక్టర్" రాజు యాదవ్, మండల్ నవీన్ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు ఉత్తమ ఎస్సై పురస్కారం పొందిన సయ్యద్ ఇమ్రాన్ ని కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి, మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ప్రజల భద్రతకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని వారు తెలిపారు.

**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో**

# నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి





**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 28, జనవరి (ప్రజా జ్యోతి) :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో బుధవారం బుధవారం ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, సి. ఐ. బన్సీలాల్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహారణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని , జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడికి సన్మానం



**జన్నారం, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** ఇటీవల నూతనంగా మంచిర్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా బాధ్యలు చేపట్టిన దమ్మ నారాయణ బుధవారం జన్నారం మండలానికి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా దమ్మ నారాయణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలకు అండగా నిలబడి వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం నాయకులు బోర్లకుంట ప్రభు దాస్, మామిడిపెల్లి ఇందయ్య, గుగ్లావత్ రవి నాయక్, దుమల్ల రమేష్, కొండు కూరి ప్రభుధాస్, మేకల మాణిక్యం, మేకల అక్షయ్ కుమార్, జంగం రవి, దుమల్ల ప్రవీణ్, కొండుకూరి రాజు, కుంద నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ కి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకుల నిరసన



**నేరడిగొండ జనవరి 28 (ప్రజా జ్యోతి) :** జనవరి 26 నాడు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని, అలాగే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని రాహుల్ గాంధీ ని వ్యక్తిత్వంగా హననం చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు ఒక స్కిట్ చేయడం జరిగింది. వారి యొక్క చర్యలు నిరసిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నేరడిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీరసింగ్ ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రం లో బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి పాల్గొని. నిరసన తెలిపడం జరిగింది.ఈ సందర్భంగా బద్దం పోత రెడ్డి, మాట్లాడుతూ కేటీఆర్ ఇప్పటికైనా తన అహంకార వైఖరిని విడిచిపెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను హేళన చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేక్షించారని మరోసారి ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు చేస్తే కేటీఆర్ ను తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ తిరుగనీయకుండా ఎక్కడికక్కడ అడ్డుకొని తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉ కిష్టాపూర్ సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్, రోల్ మామడ సర్పంచ్ తోడశం శంకర్, యాపల్ గూడా సర్పంచ్ కృష్ణ, కొరిటికల్ కె సర్పంచ్ భీమ్రావ్, కుంటాల బి సర్పంచ్ గంగారాం , నేరడిగొండ సర్పంచ్ అభ్యర్థి ఖాజా భాయ్ యువ నాయకులు ఎండీ సద్దాం, సతీష్ నాయక్, రాహిల్ మాలిక్, షకీల్ ,ప్రవీణ్, సిద్ధు పాల్గొని కేటీఆర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మంచిర్యాల గోదావరి ఘాట్ వద్ద 24 గంటల పాటు అందుబాటులో వైద్య శిబిరం






**ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అని**

**మంచిర్యాల, 28, జనవరి (ప్రజాజ్యోతి) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత బుధవారం మంచిర్యాల గోదావరి ఘాట్ లోని సమ్మక్క సారలమ్మ వద్ద నువ్వ 24 గంటల పాటు అందుబాటులో ఉండే వైద్య శిబిరం ను ప్రారంభించారు .అమ్మవారని దర్శించుకుని అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్యులు ఆర్బీఎస్కే సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, 108 అంబులెన్స్ సర్వీసులు అత్యవసర సేవలు సమ్మక్క సార్ ఎల్లమ్మ దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరపునుండి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ద్వారా జాతరలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా మంచినీటిని తీసుకొనడం పరిశుభ్రమైన నీటిని తీసుకొనడం తినే ఆహార పదార్థాల పైన దుమ్ము దులివాలకుండా చూసుకొనడము మల విసర్జన బయట చేయకుండా జాగ్రత్తలు తెలియజేశారు . ఈగలు వాలకుండా పదార్థాల పైన కప్పి ఉంచుకోవాలని అదేవిధంగా చిన్నపిల్లలు వృద్ధులు గర్భవతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ, మార్తా వైద్యులు, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ లు పాల్గొని ఈ జాతరలో అవగాహన కల్పించారు.

## మంచిర్యాల కార్పొరేషన్ 24వ డివిజన్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ప్రచారం



**మంచిర్యాల, 28, జనవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల కార్పోరేషన్ 24 వ డివిజన్ లో కుర్రే హారిక చక్రవర్తి అధ్వర్యంలో భుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని ఇంటిటికి వెళ్లి బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు . రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీలు సిగరేణి నిధులను కేవలం ఒక ఏ టి ఎం కార్డ్ గా వాడుకున్నారు తప్ప సిగరేణి ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి చేసింది లేదన్నారు. అభివృద్ధి కేవలం బీజేపీ తో సాధ్యం కాబట్టి ప్రజలందరూ బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని రఘునాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో కుర్రె చక్రవర్తి, చిరంజీవి, అగ్గు మల్లేష్, ఐత రాజన్న, అగ్గు రవి, మస్క రాజాం, ముత్యాల రాయమల్లు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్యతో కలిసి నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల



మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని, దీనిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అధికారులు తమ బాధ్యతలను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై నోడల్ అధికారి డిఆర్డీఓ ఉమాదేవి పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ అనంతరం వాటిని పోలీసు భద్రతతో జిల్లాకు తరలించే బాధ్యతను సంబంధిత నోడల్ అధికారికి అప్పగించినట్లు చెప్పారు. ఎన్నికల సిబ్బందికి సకాలంలో ఉత్తర్వులు జారీ చేయాలని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలకు అవసరమైన వాహనాలు, రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ పార్టీలు, నాయకులకు సంబంధించిన పోస్టర్లు, చిహ్నాలు తొలగించాలని, రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పురపాలికల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

## - నియమ నిబంధనల ప్రకారం ప్రక్రియ కొనసాగాలి
## - జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి): పురపాలిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,






జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు, నమూనా నామినేషన్ పత్రాలు, ఓటరు జాబితా అందుబాటులో ఉంచడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తొలి రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎ.ఈ.ఆర్.ఓగా ఉన్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. వచ్చిన నామినేషన్లను వెంటనే స్కాన్ చేసి టీ–పోల్‌లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య పర్యవేక్షించారు. అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్‌కు చెక్: జరిమానాలతో పాటు జైలు శిక్ష

## - డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం
## - ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.



జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు పట్టణంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా పలువురు వాహనదారులు పట్టుబడ్డారు. ఈ కేసులకు సంబంధించి బుధవారం సెకండ్ క్లాస్ కోర్టు జడ్జి ఆర్. శశిధర్ ఎదుట ఐదుగురు వాహనదారులను హాజరుపరచగా, అందులో నలుగురికి రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. మరో వాహనదారుడికి మూడు రోజుల జైలు శిక్షను కోర్టు విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్

గద్వాల జనవరి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి): మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గద్వాల్ మున్సిపల్ కార్యాలయం





వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు స్వీకరించు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.పోటీ చేయు అభ్యర్థులకు అందించే పత్రాలు,నామినేషన్ డిపాజిట్ రిజిస్టర్,ఇతర రిజిస్టర్లు,సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు.మున్సిపాలిటీకి ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు,కుల,ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు.పోటీ చేయు అభ్యర్థులు మున్సిపాలిటీ కి చెల్లించాల్సిన పన్నులు పెండింగ్ ఉంటే వెంటనే కట్టించుకోవాలన్నారు.అభ్యర్థులు నామినేషన్ ఫారాన్ని పూర్తిగా పూరించి,ఏ అంశం కూడా వర్తించని పక్షంలో ఖాళీగా వదలకుండా నీల్ అని నమోదు చేసేలా అధికారులు వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు.నామినేషన్ల డిపాజిట్ స్వీకరించాక రసీదును అందజేయాలన్నారు.నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు ప్రతిపాదించే ఇద్దరినీ మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలన్నారు.సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ లో ఉండే అన్ని అంశాలను అభ్యర్థులు కరెక్టుగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు.నామినేషన్ స్వీకరణ వివరాలు టి–పోల్ లో పక్కాగా నమోదు చేయాలని,నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పోటీ చేయు అభ్యర్థులకు అవసరమైన సలహాలను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.హెల్ప్‌డెస్క్ వద్ద వార్డు వారీగా పోలింగ్ స్టేషన్‌ల జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను పోటీ చేయు అభ్యర్థులకు అందజేయాలనీ,అందులోని మార్గదర్శకాలు వారు క్షుణ్ణంగా అర్థం చేసుకొని పాటించేలా చూడాలన్నారు.ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,మున్సిపల్ కమిషనర్ జానకి రామ్,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలపై ఉక్కుపాదం

- చట్టపరమైన చర్యలు తప్పవు
- అసత్య వార్తలు, సోషల్ మీడియా దుష్ప్రచారాల వెనుక రాజకీయ కక్ష
- తంగళ్ళ అల్వాల్ రెడ్డి ఘాటు హెచ్చరిక

మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తంగళ్ళ అల్వాల్ రెడ్డి తనపై, తన భార్యపై కావాలనే జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో కొందరు తమకు ఎలాంటి సంబంధం లేని భూ వివాదంలో తమను లాగుతూ, పరువుకు భంగం కలిగించేలా నిత్యం అసత్య వార్తలు, సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మిడ్జిల్ గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి తో పాటు ఆయన అనుచరులు ఈ దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తాను



మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, తన భార్య జ్యోతి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్న సమయంలో, ఉద్దేశపూర్వకంగా ప్రతిష్ఠను దెబ్బతీయాలనే లక్ష్యంతోనే ఈ ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.ఈ అంశంపై ఇప్పటికే మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ప్రజాప్రతిభ రిపోర్టర్ సహా సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు ప్రచారం చేసిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. సి ఎల్ ఆర్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫార్ములలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ప్రజలు ఎవరూ ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, నిజాలను మాత్రమే గమనించాలని తంగళ్ళ అల్వాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో శాంతికే ప్రాధాన్యం

- నామినేషన్ కేంద్రాలపై ఎస్పీ జానకి క్షేత్రస్థాయి పరిశీలన నియమావళి ఉల్లంఘనలకు తావు లేదు
- కట్టుదిట్టమైన బందోబస్తు, 144 సెక్షన్ అమలు

మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎస్పీ దరావత్ జానకి పరిశీలించారు. బుధవారం ఆమె నామినేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షిస్తూ, కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయసమ్మతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. నామినేషన్ కేంద్రాలన్నీ సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో 144 సెక్షన్ అమలులో ఉందని, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో గుంపులుగా చేరవద్దని ప్రజలను కోరారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో బారికేడింగ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపడుతున్నా



మని తెలిపారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని, ఎన్నికల సమయంలో ప్రలోభాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తుగా రూ.5 లక్షల వరకు బైండోవర్ చర్యలు తీసుకుంటున్నామని, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే పూచీకత్తు మొత్తాన్ని జరిమానాగా వసూలు చేస్తామని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో వన్‌టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

## -ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయాలి
## - నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు

నాగర్ కర్నూల్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన





సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ,జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కోసం ఆయా నియోజకవర్గాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల్లో పై అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, నామినేషన్ దాఖలుకు అవసరమైన అన్ని పత్రాలపై ముందుగానే సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలని పలు సూచనలు చేశారు.నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తాహసిల్దార్ తబితా , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం : 2కే వాకథాన్‌తో ప్రజల్లో అవగాహన!

## - జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్‌లో ఘనంగా నిర్వహణ

మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ ట్రాన్స్‌పోర్ట్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 2కే వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. పాలమూర్ యూనివర్సిటీ నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సాగిన ఈ వాకథాన్‌లో అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాలమూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకుని



వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం మాట్లాడుతూ, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడుతాయని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఈ 2కే వాకథాన్‌ను జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి రఘు కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు అధికారులు, ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై తమ మద్దతును తెలియజేశారు.

# నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపాలిటీ ఎన్నికల్లో నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు వివిధ బాధ్యతల నిర్వహణపై కలెక్టర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి నోడల్ అధికారి తమకు కేటాయించిన బాధ్యతలపై పూర్తి అవగాహనతో సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు,ఎన్నికల ఖర్చుల లెక్కల పర్యవేక్షణ,పోస్టల్ బ్యాలెట్ పేపర్ల నిర్వహణ తదితర



అంశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.ఎన్నికల విధుల్లో అత్యధికంగా విద్యాశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నందున మ్యాన్ పవర్ నిర్వహణ బాధ్యతలు విద్యాశాఖ అధికారులు చూసుకోవాలన్నారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని,బ్యాలెట్ విధానాలపై పూర్తి అవగాహన కల్పించాలని శిక్షణ అధికారికి తెలిపారు.బ్యాలెట్ బాక్సుల నిర్వహణ పక్కాగా చేయాలని డీ.ఎల్.పి.ఓ కు ఆదేశించారు.పోలింగ్ సిబ్బంది,బ్యాలెట్ బాక్సులు మరియు ఎన్నికల సామగ్రి రవాణా సజావుగా జరిగేలా వాహనాల కేటాయింపు చేయాలని రవాణా శాఖ తెలిపారు. ఎన్నికలకు అవసరమైన మెటీరియల్ మేనేజ్‌మెంట్,భద్రత,పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని,ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు.రిపోర్టులు,రిటర్న్‌లను సకాలంలో సమర్పించాలని డీపీఎంకు ఆదేశించారు.ఎన్నికల హెల్ప్‌లైన్ నిర్వహణతో పాటు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి శాఖకు ఆదేశించారు. జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు,జడ్పి డిప్యూటీ సీఈఓ నాగేంద్రం,నోడల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు మఖ్తల్ మున్సిపాలిటీలో నాలుగు నామినేషన్లు దాఖలా

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వంలో మొదటిరోజు మూడు వార్డులకు గాను నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. బుధవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశారు.





అయితే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో తొలి రోజు మున్సిపాలిటీలోని 6వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థులుగా ఎరుకలి మారెప్ప,ఎరుకలి ఎల్లప్ప ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా,9వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా కావలి అనసూయమ్మ,10వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా డి.స్వరూపరాణి నామినేషన్ దాఖలు చేశారు. మూడు వార్డులకు గాను నాలుగు నామినేషన్లు దాఖలా అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రాంలాల్ రాథోడ్ ఆరు మంది ఎస్ఐలు,25 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

## సొంత గూటికి చేరిన సీనియర్ నేతలు



**పరకాల, జనవరి 28, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు బండారి సుగుణాకర్, 5వ వార్డుకు చెందిన యాట ప్రశాంత్ బుధవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్?ఎస్) పార్టీలో చేరారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము తిరిగి సొంత గూటికి చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బీజేపీ కన్వీనర్‌గా డా. సిరంగి సంతోష్ కుమార్



**పరకాల, జనవరి 28,(ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్?గా డా. సిరంగి సంతోష్ కుమార్ ను నియమిస్తూ హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డా. సంతోష్ కుమార్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డులను బీజేపీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన కీలక సమయం ఇదేనని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త తన సత్తా చూపాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. కన్వీనర్ గా నియామకమైనందుకు పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్‌ను బిజెపి నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, దేవునూరి మేఘనాథ్, ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, నాయకుడు బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయ్ కుమార్, కొలనుపాక భద్రయ్య, బాగానే సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

**– ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధి చేయకపోగా, ప్రస్తుతం జరుగుతున్న పనులను కూడా అడ్డుకుంటు న్నారని ఆరోపించారు. కల్పత సూపర్ బజార్ సహా పలు విభాగాల్లో సుమారు రూ.50 లక్షల నిధుల అవినీతి జరిగిందని, పని చేయని సిబ్బందికి జీతాలు, తప్పుడు బిల్లులు వేసినట్లు పేర్కొన్నారు. ఈ అక్రమాల్లో బీఆర్ఎస్ నాయకుల పాత్ర ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని కులమతాల పేరుతో అడ్డుకోవడం తగదని హెచ్చరించారు. గత పదేళ్లలో వచ్చిన నిధులు, ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో వచ్చిన నిధులపై హనుమకొండ చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఎన్?జీఓస్ కాలనీలో ప్రజలకు తక్కువ ఖర్చుతో సౌకర్యాలు కల్పిస్తున్నామని, గత పాలనలో అధిక వసూళ్లు జరిగాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో 26 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఉదయ్‌పూర్‌లో పోతారాజు అశోక్‌కు కాంస్య పతకం..



**పరకాల జనవరి 28 ప్రజాజ్యోతి :** ఉదయ్‌పూర్‌లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఫైర్ సర్వీస్ కంట్రోల్ బోర్డు మీట్--2026లో 5 కిలోమీటర్ల పరుగుపం దెం విభాగంలో హనుమకొండ జిల్లా, పరకాల మండలం, నాగారం గ్రామానికి చెందిన పోతరాజు అశోక్ కాంస్య పతకం సాధించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య అశోక్ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ ఘనత పట్ల నాగారం గ్రామ ప్రజలు, స్నేహితులు అశోక్?కు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొదటిరోజు ఐదు నామినేషన్లు..





**పరకాల, జనవరి 28, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవా రం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో బుధ, గురు, శుక్రవారాలు నామినేషన్ల ప్రక్రియ పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ల కేంద్రంలో 7 నామినేషన్ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం మొదటి రోజు నామినేషన్లలో మందకోడిగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. మొట్టమొదలు పరకాల 7వ వార్డుకు చెందిన నల్లెల అనిల్ కుమార్, 20 వ వార్డు పాలకుర్తి తిరుపతి, 16 వ వార్డు వీర్ల శంకర్, 18 వ వార్డు ఒంటేరు కోమల, 11వ వార్డు రాజభద్రయ్య నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా మొత్తం 5 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపి నామినేషన్లు గురువారం నుండి ప్రారంభం అవుతాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# సమ్మక్క సారలమ్మ మహారాణుల పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- మేడారం యుద్ధక్షేత్రం సాక్షిగా తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల స్వరాజ్యాన్ని స్థాపిద్దాం
- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు



**ఎల్కతుర్తి జనవరి 28 (ప్రజా జ్యోతి) :** మేడారం స్వరాజ్యంపై కాకతీయ రాజులు చేసిన అధర్మయుద్ధాన్ని ఎదుర్కొని మేడారం రాజ్య ప్రజలను రక్షించిన రక్షకులు పగిడిద్దరాజు సమ్మక్క సారలమ్మ మహారాణులే తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు పోరాటస్ఫూర్తి ప్రదాతలు అని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు తనకు కప్పం కట్టమని మేడారం పగిడిద్దరాజును ఆదేశిస్తే తాము పన్ను కట్టమని మేడారం స్వతంత్ర స్వరాజ్యమని చాటి చెప్పారు అధర్మ యుద్ధానికి వచ్చిన కాకతీయ సైన్యంపై పగిడిద్దరాజు కుటుంబం వీరోచిత పోరాటం చేసి మేడారం ప్రజలకు రక్షకులుగా నిలిచారు సమ్మక్క మహారాణి ఒక చేతిలో బల్లెం మరో చేతిలో ఖడ్గం చేతబోని కాకతీయ సైన్యాన్ని ఆడ పులి వలె వెంటాడి వేటాడి కాకతీయులను భయభ్రాంతులకు గురి చేసింది సమ్మక్క సారలమ్మ మహారాణులు స్వధర్మాన్ని స్వరాజ్యాన్ని రక్షిస్తూ ఒక వీరోచిత పోరాట పటిమను స్ఫూర్తిని భావితరాలకు అందించారు అని అన్నారు నేడు మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరూ మేడారం పగిడిద్దరాజు సమ్మక్క సారలమ్మల స్వరాజ్యాన్ని పునర్జీవింపజేయడం కోసం ప్రజాస్వామ్యంలో ఓటు అనే జ్ఞానఖడ్గంతో మూలవాసుల స్వరాజ్యాన్ని నిర్మించుకోవాలని అన్నారు సమ్మక్క సారలమ్మల సాక్షిగా బహుజన ప్రజలందరూ వజ్రాయుధం లాంటి ఓటు హక్కును మనీ మద్యం మాంసం లాంటి ప్రలోభాలకు అమ్ముకోకుండా స్వధర్మ మార్గంలో ఉంటామని ప్రతిమ భూని తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల స్వరాజ్యాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## బండారి రాజు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట జనవరి 28, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు వంశరాజుల కాలనీకి చెందిన బండారి రాజు అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే,నాగరాజు మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో తాము ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు, కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్, కాంగ్రెస్ నాయకులు చిటూరి అశోక్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, స్థానిక నాయకులు యాకయ్య తదితరులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 14వ వార్డులో కొక్కిరాల దీప్తి రాకేష్ రావులను గెలిపించండి





**పరకాల జనవరి 28 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొక్కిరాల దీప్తి రాకేష్ రావులు వార్డు ఎన్నికల ఇన్చార్జి జాకీర్ ఆలీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొక్కిరాల దీప్తి రాకేష్ రావులను అధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్, సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్సద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బియా బాని, పరదల వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి నాగరాజు, దగ్గు రాజేశ్వరరావు, ఎండి మంజుర్ అలీ, ఎండి ఖలీం, గందే అనిత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకుడు



**వర్ధన్నపేట జనవరి 28, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండల కేంద్రంలో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుజ్జ వీర రాఘవరావు బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ గ్రామాలు బీఆర్?ఎస్ వైపు నిలవడం ద్వారా ప్రజల తీర్పు స్పష్టమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో కేసీఆర్ నాయకత్వంపైనే నమ్మకం ఉందని, అదే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో బీఆర్?ఎస్ జెండా ఎగరేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలుగా చేపట్టిన అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసి, దేవుడిలాంటి కేసీఆర్ చేతుల్లోనే పాలన ఉండాలన్న ఆకాంక్షతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్?ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, ఎన్నికల ఇన్?చార్జీలు మిట్టు శ్రీనివాస్, చింతల యాదగిరి, పొలపల్లి రామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, ఆత్మ చైర్మన్ గోపాల రావు, వైస్ చైర్మన్ కొమ్మండ్ల ఏలేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమారస్వామి, ఆంగోత్ బిక్షపతి, గుజ్జ గోపాల్ రావు, వసంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

**భక్తుల భద్రతకు 40 మొబైల్ అంబులెన్స్‌ల ఏర్పాటు**







**ఏటూర్ నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి :** సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది. మేడారం జాతర ప్రాంతమంతటా మొత్తం 40 ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్‌తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు. అలాగే, పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపట్టింది.

## భవిత పిల్లల వనరుల కేంద్రానికి ఎల్ఈడి (టీవీ)బహుకరణ



**చిట్యాల (చిట్యాల) ప్రజా జ్యోతి 28 :** మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 99- 2000 బ్యాచ్ కు చెందిన జెట్టి కుమార్ కొంక అశోక్ పోతుగంటి శ్రీధర్ చిలుముల రాజేందర్ బుధవారం స్థానిక భవిత( ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం) పాఠశాల పిల్లల సౌకర్యార్థం ఎల్ఈడి (టీవీ) ని ఎంఈఓ కొడెపాక రఘుపతి అధ్యక్షతన అందించారు. ఈ సందర్భంగా ఎంఏఓ కోడెపాక రఘుపతి మాట్లాడుతూ తాము చదువుకున్న ఊరి కోసం పాఠశాలకు సేవా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి శ్రీనివాస్ ఐఎఫ్ ఆర్ పి సంద మహేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాజీపేట రవీందర్ ఉపాధ్యాయులు బండారి సదయ్య భాస్కర్ వందన కేర్ టేకర్ కళావతి ఫిజియోథెరపిస్ట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తేరాల సంపత్ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 28 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరుకవేడు గ్రామంలోబుధ వారం తెరాల సంపత్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుండగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, భాషబోయిన ఎల్లయ్య,గ్రామ స్థానిక నాయకులు అయిన, బొమ్మెరా విరస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ రాజబాబు భాషబోయిన సుధాకర్, మంగిశెట్టి రాజు, ఆకారపు దేవంద్ర చారి, మాకినేని కిట్టారావు, ఆకుల సమ్మయ్య, బండి నరసయ్య బొమ్మెరా రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ నుండి మేడారం జాతరకు బస్సు ప్రారంభం

**– గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– మహాదేవపూర్ సర్పంచ్ హసీనాభాను**






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రం నుండి మేడారం జాతరకు వెళ్లే భక్తులకు బుధవారం రోజున మహాదేవ పూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను బస్సును ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ఉండాలని మరియు దీనికి మహాలక్ష్మి పథకం వర్తిస్తుందనీ మహదేవపూర్ నుంచి వెళ్ళే భక్తులు ఈ అవకానికి సద్వినియోగం చేసుకోసుకొని ఆ మేడారం సమ్మక్క సారలమ్మ దీవెలను సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు సభ్యులు పడాల రాజమౌళి, రాములు, ముహమ్మద్, గడ్డం వెంకటేశ్వరస్వామి, నెల్లభూగ సమ్మయ్య మరియు ఆర్టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర కుట్ర: డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య

తుంగతుర్తి, జనవరి 28,(ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఎంఎన్ఆర్ఈజీఏ (ఉపాధి హామీ చట్టం) పథకాన్ని బలహీన పరిచే ప్రయత్నంలో భాగంగా పేరు మార్పు చేపట్టిందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య విమర్శించారు. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్



గౌడ్ ఆదేశానుసారం బుధవారం మండల పరిధిలోని వెలుగుపల్లి, సింగారం తండా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు.జాతీయ ఉపాధి హామీ చట్టం దేశంలోని పేదలు గ్రామీణ కూలీల జీవనాధారంగా నిలిచిన పథకమని కొనియాడారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆయన తప్పుపట్టారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సోలిపురం అశ్విని కన్నా రెడ్డి, గుగులోతు సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, మాజీ ఎంపిటిసి సోమ్లా నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల వెంకట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జనవరి 28(ప్రజాజ్యోతి):
ప్రజలకు ఎప్పటికప్పుడు తాజా వార్తలను,అందిస్తున్న దమ్మున్న పత్రిక (ప్రజాజ్యోతి) అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగ ఉంటూ ప్రజా సంక్షేమమే,తన



ధ్యేయమని నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీస్తూ అటు అధికా రులతో ఇటు రాజకీయ నాయకులతో సత్సంబంధాలు ఏర్పరచుకున్న ఇంతియాజ్ అహ్మద్ ఇస్తియాక్ అహ్మద్ జర్నలిస్ట్ సోదరులు భువనగిరి బ్రదర్స్ ఇలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ పత్రిక రంగం లో చిన్న వయసులోనే తమ దైన శైలిలో మంచి ముద్ర వేసుకున్న సోదరులు ఇంకా చాలా పైకి ఎదగాలని అన్నారు.ప్రజలకు సంబందించిన సమస్య లపై ప్రజా జ్యోతి లో వచ్చే వార్త కథ నాలపై ఎమ్మెల్యే గ తాను కూడ స్పందించి ప్రజా సమస్యలు తీర్చనని అన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు పీసీసి,మెంబర్లు తంగెళ్లపల్లి రవికుమార్ పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్ నాజిమా సలావొద్దీన్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ బిస్కుంట్ల సత్యనారాయణ ఈరపాక నర్సింహా నాయకులు నాగారం శంకర్,రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ యూత్ నూతన అధ్యక్షుడిగా బోడ కళ్యాణ్ ఎన్నిక

నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని ఈటూరు గ్రామం ప్రతిభ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బోడ కళ్యాణ్ ఎన్నికయ్యారు. బుధవారం నాడు పూలే అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో జరిగిన యూత్ సర్వ సభ్య సమావేశంలో అయన ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులుగా బోడ నాగన్న,ఉపాధ్యక్షులుగా పేరాల దయానంద్,ప్రధాన కార్యదర్శిగా వంగూరి వంశీ,కోశాధికారిగా బోడ దిలీప్,సహాయ కార్యదర్శిగా పేరాల రాకేష్,సాంస్కృతిక కార్యదర్శిగా బోడ మధు,క్రీడాల కార్యదర్శిగా పేరాల సుభాష్ మొత్తం ఏనమీది మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది.ఈ కమిటీని తాజా మాజీ అధ్యక్షులు పేరాల గోపి ప్రకటించారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోడ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాల్లో మూఢ నమ్మకాల పట్ల అవగాహనా సేవ శిబిరాలు మరియు శాస్త్రీయ విద్య విధానం కొరకె మా ప్రతిభ యూత్ ప్రయాణం ఉంటుందని అన్నారు.పూలే అంబేద్కర్ మరియు భగత్ సింగ్ లాంటి ఎందరో మహనీయుల జీవిత చరిత్రలని ప్రజలకి మరియు విద్యార్థులకి చెప్పటం మరియు వారి ఆశయా సాధనకి కృషి చేయటమే మా లక్ష్యం అని ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.



# నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగొద్దు

–సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పనిచేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటుచేసిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. నామినేషన్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లను, హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారులకుఅవసరమైన సూచనలను అందజేశారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా ఉన్న మిర్యాలగూడ లో 48వార్డులు ఉన్నాయని, నామినేషన్లు స్వీకరణ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని రిటర్నింగ్ అధికారులు ఆయనకు వివరించారు. ఎన్నికల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సజావుగానిర్వహించేందుకు ప్రతి అధికారి సమన్వయం, అంకితభావంతో పనిచేయాల



న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, మిర్యాలగూడ తహసిల్దార్ పి.శ్రీనివాస్, సిఐలు నాగ భూషణరావు,జె.సోమ నరసయ్య, గుడిపాటి కోటయ్య తదితరులు న్నారు.

# వెల్మజాల గ్రామంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం ఘనంగా అన్నదానం

గుండాల, జనవరి 28 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని వెల్మజాల





గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.గుడి నిర్మాణకర్త సరబోజు చొక్కయచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించేందుకు గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరబోజు చొక్కయచారి మాట్లాడుతూ, గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు భోజనం అందించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవిత శ్రీను, సరబోజు సునీత రామకృష్ణ, దేవాలయ చైర్మన్ దాస కృష్ణమూర్తి, సంగి వరలక్ష్మి బక్కయ్య, వెల్మజాల శేషగిరిరావు, పల్లెర్ల శీను, పల్లెర్ల బాలరాజు, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ పాల్గొన్నారు.పురోహితులు సురేష్, సుధీర్ కుమార్ చార్యులు, వంశీకృష్ణమాచార్యులు, విశాలాచార్యులు వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తుల పాల్గొనడంతో కళ్యాణ మహోత్సవం భక్తిమయ వాతావరణంలో కనిపించింది.

## ముదిరాజ్ లను బి సి డి నుండి బి సి ఏ లోకి మార్చాలి: కనుకు శ్రీనివాసులు

నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి:



ముదిరాజ్ లను బి సి డి నుండి బి సి ఏ లోకి మార్చాలి అని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి మండల నాయకులు బైరబోయిన శ్రీనివాసులు బుధవారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ముదిరాజ్ లకు రాజకీయ రిజర్వేషన్లు లో అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ పథకాలు ఉద్యోగాలలో ముదిరాజ్ లకు దక్కాల్సిన వాటా దక్కడం లేదని వాపోయారు. ముదిరాజ్ లను బి సి ఏ లోకి మార్చే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోక పోతే ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## చెరువు గట్టు క్షేత్రంలో తప్పిన పెను ప్రమాదం

నార్కట్ పల్లి, జనవరి 28 ( ప్రజా జ్యోతి ) :
చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాత్రి అగ్నిగుండాల కార్యక్రమం సమయంలో ఒక్కసారిగా గుట్టపై భగభగమని మంటలు చెలరేగాయి. భక్తులు ఒక్కసారిగా ఆందోళన చెందారు చుట్టుపక్కల అడవికి మంటలు వ్యాపించే ప్రమాదం ఉన్నందున అదే సమయంలో మంటలను గమనించిన ఎస్సై. సైదా బాబు వెంటనే మంటల మధ్యకు వెళ్లి క్షణాల్లోనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ధైర్య సాహసంతో మంటలను ఆర్పిన పోలీసులకు భక్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## సీతారాంపురంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

గుండాల, జనవరి 28 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన





చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్యుత్ మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని తెలిపారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా రైతులకు, గ్రామ ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని 33/11 కేవీ సామర్థ్యంతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా వెల్మజాల నుంచి సీతారాంపురం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు కూడా అతి త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవడంతో పాటు అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ సర్పంచ్ కాళీ పద్మా వెంకన్న,మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,గుండాల మండలం మాజీ అధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి,గోల్కొండ యాదగిరి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి పాల్గొన్నారు.విద్యుత్తు శాఖ అధికారులు డీఈ వెంకటేశ్వర్లు,ఏడీ బాలు నాయక్,గుండాల మండలం ఏఈ అంబాల నరసింహ,కన్స్ట్రక్షన్ టెక్నికల్ డీఈ సుధీర్ కుమార్,కన్స్ట్రక్షన్ ఏడి రవీందర్,కన్స్ట్రక్షన్ ఏఈ అనిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యమగాని బక్కయ్య గౌడ్ మృతదేహానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళి

గుండాల, జనవరి 28 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యమగాని బక్కయ్య గౌడ్ మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి యమగాని బక్కయ్య గౌడ్ మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో ప్రభుత్వపరంగా అందే అన్ని సంక్షేమ పథకాలు మృతుని కుటుంబానికి అందేలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అండెం సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు ధ్యాప కృష్ణారెడ్డి, ఏలూరి రామ్ రెడ్డి, గోల్కొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వెల్మజాల గ్రామ సర్పంచికి ఘన సన్మానం

### మాల మహానాడు ఆధ్వర్యంలో సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీనుకు సత్కారం

గుండాల, జనవరి 28 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీనుకు మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న నాయకత్వాన్ని గుర్తిస్తూ మాల కులస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పేదల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి వర్గాన్ని కలుపుకుని వెల్మజాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మాల కులస్తులు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో, డీఎస్పీ

### ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజా జ్యోతి):
కోదాడ: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు కావడంతో కోదాడ పురపాలక కార్యాలయంలోని కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ రావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరు, బందోబస్తు ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభ్యర్థులు, అనుచరుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

## కమ్మర్‌పల్లిలో సీఎం కప్ 2025 టోర్నమెంట్ ప్రారంభం





**కమ్మర్‌పల్లి జనవరి 28 ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో మండల స్థాయి సీఎం కప్,2025 క్రీడా టోర్నమెంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. మండలంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజా శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్లు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు.కమ్మర్‌పల్లి మండలం నుంచి మంచి క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కొత్తపల్లి హారిక, నాగపూర్ సర్పంచ్ అశోక్, కొత్తూరు సర్పంచ్ రేవతి గంగారెడ్డి, కొనసాంద్రం సర్పంచ్ బెజ్జరం రాకేష్, కార్యదర్శి గంగా జమున, ఉప సర్పంచ్ అశోక్, గ్రామ పంచాయతీ,ఎంఈఓ ఆంధ్రయ్య, పీడీలు,నాగభూషణం, రమేష్ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,కమ్మర్ పల్లి మండలంలోని,వివిధ గ్రామాల క్రీడాకారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరికొండలో సీఎం కప్
## క్రీడలు రెండో ఎడిషన్ ఘనంగ ప్రారంభం













**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలోని ప్రతిభ స్కూల్‌లో బుధవారం సీఎం కప్ క్రీడల రెండో ఎడిషన్ ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కే.ఆర్. మనోహర్ రెడ్డి, ఎంఈఓ పి. రాములు, పీఈడీలు, పీఈటీలు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడమే సీఎం కప్ క్రీడల ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని అన్నారు. ఈ క్రీడా పోటీలకు సిరికొండ మండలంలోని పాఠశాలల నుంచి 22 బాలుర జట్లు, 10 బాలికల జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు వాలీబాల్, రెండో రోజు ఖో–ఖో, మూడో రోజు కబడ్డీతో పాటు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఈఓ పి. రాములు మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి, సమన్వయానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. పోటీలను శాంతియుత వాతావరణంలో, క్రీడాస్ఫూర్తితో నిర్వహించాలని సూచించారు. విజయం, ఓటమి రెండింటినీ సమానంగా స్వీకరించే భావనను విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈడీలు, పీఈటీలు, క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రీడల ప్రారంభంతో ప్రతిభ స్కూల్ ప్రాంగణం క్రీడా ఉత్సాహంతో మార్మోగింది.

## రూరల్ ప్రజలకు ఆపదలో అండగా

– 2 వేల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలు అనారోగ్యం పాలై హాస్పిటల్లలో చికిత్స పొందే సమయంలో డబ్బుల కోసం ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముందువరుసలో ఉన్నారు.బుధవారం కంటేశ్వర్ బైపాస్‌లో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన 2 వేల దరఖాస్తులపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి సంతకాలు చేశారు. నియోజకవర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలు అధికంగా ఉన్న కారణంగా, వారు అనారోగ్యం కారణంగా ఆస్పత్రులలో చికిత్స సమయంలో అవసరమైన ఖర్చులను భరించలేకపోతున్నారని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం పేరు మీద సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజలను దేవుళ్లుగా భావించి సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన అన్నారు.

## మంత్రి అజారుద్దీన్‌కు
## కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి కాసుల బాలరాజు

**బాన్సువాడ ఆర్ సి జనవరి 28 (ప్రజాజ్యోతి)** మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం బడాపహాడ్ (పెద్దగుట్ట) పుణ్య క్షేత్రం అభివృద్ధి కొరకు, మైనారిటీ ప్రజల సంక్షేమం గురించి మంత్రి అజారుద్దీన్ తో చర్చించారు. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి మున్సిపల్ ఎన్నికల అనంతరం మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకొని బడాపహాడ్ (పెద్దగుట్ట పుణ్య క్షేత్రం అభివృద్ధి కొరకు, మైనారిటీ ప్రజల సంక్షేమం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన ఎంపిడీవో ఎమ్మార్వో











**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 28** ఇందల్వాయి తాసిల్దార్ వెంకట్ రావు. ఎంపీడీవో అనంతరావు వెల్లడి క్రీడాలు మానసిక ఉల్లాసానికి ప్రత్యికగా నిలుస్తాయని ఇందులో గెలుపు ఓటములు సహజంగా భావించాలని ఇందల్వాయి తహసిల్దార్ వెంకట్రావు, ఇందల్వాయి ఎంపీడీవో అనంతరావుతో కలిసి బుధవారం మండల కేంద్రంలోని ఇందల్వాయి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి సీఎం కఫ్ ఆటల పోటీలను ప్రారంభించారు, ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగమణి గంగారం అధ్యక్షతన ఏర్పాటుచేసిన 2025 26 సీఎం కప్ క్రీడలను ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాలలో ప్రతి ఒక్కరు గెలవలేరని ఎవరో ఒకరు ఓడిపోక తప్పదని స్పష్టం చేశారు, ఓటమి చెందిన వ్యక్తులు ఎవరు అధైర్యపడవద్దని గెలుపు కోసం మరో ప్రయత్నం చేస్తూనే ఉండాలని సూచించారు, అనంతరం మండల అభివృద్ధి అధికారి అనంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆటల పట్ల ఆసక్తి కనబరిచినప్పుడే ఆరోగ్యం అందుబాటులో ఉంటుందన్నారు, టీవీలు, సెల్ ఫోన్లు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు ఇవ్వకూడదని హెచ్చరించారు, దీనివల్ల వారి వారి ఆరోగ్యంతో పాటు మానసిక రుగ్మతలు వస్తాయన్నారు, అలాగే కంటి చూపు తదితర సమస్యలు ఉత్పన్నశీ అవుతాయని హెచ్చరించారు, అనంతరం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్ ఆధ్వర్యంలో ఉత్తమ ఎంపీడీవో గా ఎన్నికైన అనంతరావును నూతనంగా గెలిచినటువంటి సర్పంచులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్. గణేష్ నాయక్. ఆరేటి రఘు. శిరీష మహిపాల్ నాయక్. పాల్తి రాజు నాయక్. సంగీత దిలీప్ కుమార్. భగత్ సింగ్ పవర్. ఇందల్వాయి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మంగలి మహేందర్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**సదాశివనగర్ జనవరి 28 (ప్రజాజ్యోతి)** పేద ప్రజలు, రైతులు, నిరుద్యోగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం కుప్రియల్ గ్రామంలో ప్రధానమంత్రి సురక్ష, జీవన జ్యోతి బీమా యోజన, హటల్ పెన్షన్ యోజన, నగదు రహిత లావాదేవీలు, సైబర్ మోసగాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడంలో తమ సిబ్బంది ఎల్లవేళలా ముందుంటుందన్నారు. వినియోగదారులు నేరుగా బ్యాంక్ సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం, ఫీల్డ్ ఆఫీసర్ రాజగోపాల్, శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ జంగంగారి రాజమణి, ఉపసర్పంచ్ అన్వేష్ గౌడ్, బ్యాంకు మిత్ర ఏ.తాటిపల్లి భూపాల్ రెడ్డి, గ్రామ సంఘాల వివోఏలు, డ్వాక్రా సంఘం మహిళలు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడితే

– కఠిన చర్యల గురించి తెలుసా

– జర్నలిస్టులపై దాడి చేస్తే నాన్–బెయిలబుల్

**రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి)** సభ్య సమాజంలో భారతీయ వ్యవస్థలో జర్నలిస్టులు మూల స్తంభం లాంటివారు.ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా పనిచేయడానికి ఫోర్త్ పిల్లర్ అని కూడా అంటారు. జర్నలిస్టుల పై దాడులు చేసినా లేదా బెదిరింపులకు పాల్పడినా, భారతీయ చట్టాల ప్రకారం అది తీవ్రమైన నేరంగా పరిగణించ బడుతుంది. ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభం కాబట్టి, వారికి రక్షణ కల్పించడానికి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. జర్నలిస్టులను బెదిరిస్తే ఎదురయ్యే చట్టపరమైన చర్యలు ఇవే..భారతీయ న్యాయ సంహిత ప్రకారం చర్యలు,గతంలో ఐపిసి ఉండేది, ఇప్పుడు దాని స్థానంలో వచ్చిన బిఎన్ ఎస్ ప్రకారం కింది సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు ముఖ్యంగా సెక్షన్ 351 (నేరపూరిత బెదిరింపు) ఒక వ్యక్తిని చంపేస్తానని లేదా శారీరకంగా గాయపరుస్తానని బెదిరిస్తే ఈ సెక్షన్ వర్తిస్తుంది. దీనికి జరిమానాతో పాటు రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. సెక్షన్ 115,117 (గాయపరచడం)విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై భౌతిక దాడికి పాల్పడితే తీవ్రమైన శిక్షలు ఉంటాయి. సెక్షన్ 221 (అవహేళన/అవమానించడం) శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా జర్నలిస్టులను దూషించినా చర్యలు తీసుకోవచ్చు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చాయి. మీడియా పర్సన్స్ అండ్ మీడియా ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్" ప్రకారం జర్నలిస్టులపై దాడి చేస్తే అది నాన్–బెయిలబుల్ (బెయిల్ రాని) నేరం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా జర్నలిస్టులపై దాడులు జరిగితే పోలీసులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) జర్నలిస్టులకు ఏదైనా ముప్పు వాటిల్లితే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయవచ్చు. పిసిఐ నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసి, జర్నలిస్టులకు భద్రత కల్పించేలా చూస్తుంది. ఇతర పర్యవసానాలు నాన్–బెయిలబుల్ కేసులు బెదిరింపుల తీవ్రతను బట్టి పోలీసులు బెయిల్ రావడానికి వీలు లేని సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు. నష్టపరిహారం జర్నలిస్టుల కెమెరాలు లేదా రికార్డింగ్ పరికరాలను ధ్వంసం చేస్తే, నిందితుల నుండే ఆ నష్టాన్ని వసూలు చేసే అవకాశం ఉంటుంది. జర్నలిస్టులు తమ విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఎవరైనా అడ్డుకున్నా లేదా బెదిరించినా, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ప్రెస్ ఐడి కార్డు మరియు జరిగిన ఘటనకు సంబంధించిన ఆధారాలు (వీడియో లేదా ఆడియో) ఉంటే కేసు మరింత బలంగా మారుతుంది. ఇకపై జర్నలిస్టులు ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా, బహిర్గతంగా స్వేచ్ఛగా జర్నలిస్టుల కొరకు బలమైన న్యాయవ్యవస్థ రూపొందించిన చట్టాలు వర్తిస్తాయని న్యాయవ్యవస్థ తెలియజేస్తుంది.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ధర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్



**ధర్పల్లి : జనవరి/ 28 (ప్రజాజ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ బుధవారం ˊరిశీలించారు.ఈ క్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికామైన ఆహారాన్ని విద్యార్థులకు తప్పకుండా అందించాలని కోరారు చదువు ఒకటే కాదు ఆరోగ్యం కూడా ముఖ్యమే దానిపై శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామడుగులో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మార్వో శాంత



**ధర్పల్లి :జనవరి/ 28 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడుస్తున్న మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్న ఆ మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మార్వో శాంత పరిశీలించారు వంట చేసే నిర్వాహకులు ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఇవ్వాలని ఆదేశించారు.

## సత్యసాయి బోధనల రథయాత్ర







**ధర్పల్లి :జనవరి /28 (ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం సత్యసాయి బోధనలను విశ్వ వ్యాప్తి ప్రచారం రథయాత్ర ఈరోజు ధర్పల్లికి చేరిందిశ్రీ సత్య సాయి ప్రేమ వాహిని మన పరమ పుణ్య దానం పుట్టపర్తిలో ప్రారంభమై తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ శక్తిపీఠం నుంచి మొదలుకొని వివిధ జిల్లాలలో పర్యటిస్తూ స్వామి యొక్క దివ్య ప్రేమను ప్రహరింపజేస్తున్నది పుట్టపర్తి, స్వయంగా ప్రతి ఊరికి గ్రామ గ్రామానికి విచ్చేయుచున్నారు అందులో భాగంగా మన నిజామబాద్ జిల్లాకు దివ్య రథం వచ్చింది

సత్య సాయి సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, మండలాధ్యక్షులు మాల్గారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాయి సాధన భక్తులు రథయాత్రకు స్వాగతం పలికారు మేళతాళాలతో ధర్పల్లిలో శోభయాత్రను సత్యసాయి పాటలు పాడుతూ భజనలతో దుబ్బాక గ్రామానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు ఘనంగా పాల్గొన్నారు.

## కులాయి నీటిలో జలగలు

పట్టించుకోని ప్రజా ప్రతినిధులు





**బాన్సువాడ ఆర్ సి జనవరి 28(ప్రజా జ్యోతి)** బీర్కూరు మండల కేంద్రంలో 6 వార్డు లో మంచినీరు పట్టుకుని సమయంలో జలగలడంతో కాలనీవాసులు అవక్కయ్యారు 8వ వార్డ్ లో పక్కనే కల్వర్టు మోరి ఉండడంతో మంచినీళ్లలో చెత్త మురికి నీళ్లు వస్తున్నాయని ఊరికి నీళ్లు వస్తున్నాయని కాలనీవాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచినీళ్లు పట్టుకునే స్థలంలో మురికి నీరు నిలవడంతో దోమలు దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు .

# పోక్సో కేసు నిందితుడికి 20 సావత్సరాల జైలు శిక్ష

– రూ.2 లక్షల జరిమానా విధింపు – బాధితురాలికి రూ.1.90 లక్షల పరిహారం

**కొమురవెల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):-** కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన పోక్సో కేసు నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నేరం రుజువుకావడంతో సిద్దిపేట 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు నిందితుడికి 20 సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. జరిమానా మొత్తంలో రూ.1,90,000/- బాధితురాలికి పరిహారంగా, మిగిలిన రూ.10,000/- ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది.నిందితుడు దూదేకుల శరిఫుద్దిన్ 19. తండ్రి బడేసాబ్, గురువన్నపేట గ్రామానికి చెందినవాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పక్కనే నివసించే శరిఫుద్దిన్ మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ ఎల్. రాజు కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తును అప్పటి చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. శ్రీను చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. అనంతరం దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు సిద్దిపేట 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో విచారణకు కొనసాగింది.ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం నేరం రుజువైనట్లు నిర్ధారించిన 1వ అదనపు జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి జయప్రసాద్ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.

**కీలక పాత్ర పోషించిన అధికారులు**

ఈ కేసులో నిందితుడికి శిక్ష పడడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. ఆత్మ రాములు కీలక వాదనలు వినిపించారు. అలాగే కొమురవెల్లి ఎస్ఐ ఎల్. రాజు, ప్రస్తుత ఎస్ఐ మహేష్, అప్పటి చేర్యాల సీఐ ఎల్. శ్రీను, కోర్టు మానిటర్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ కిష్టయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర వహించారు.ఈ సందర్భంగా కేసు దర్యాప్తు నిర్వహించిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వర్తించిన అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు.

# చేర్యాలలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

– 100 మీటర్ల లోపు 144 సెక్షన్ అమలు




**చేర్యాల జనవరి 28(ప్రజాజ్యోతి):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు–2026 ప్రక్రియలో చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నామినేషన్ షెడ్యూల్ వివరాలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం, బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్ జరుగనున్నాయి.కఠిన నియమాలు అమలు సెంటర్ చుట్టూ 100 మీటర్లలో 144 సెక్షన్ అమలు చేస్తూ, అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రాఫీ చేసి, టైమింగ్ నోట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నామినేషన్ సెంటర్లో ఫోన్ అనుమతి లేదని అన్ని సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి పరామర్శ



**మిరుదొడ్డి, జనవరి 28, (ప్రజా జ్యోతి) :** మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన సల్వేద కుమార్ చారి, ఆయన కుమారుడు సుశాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబాన్ని ఓదార్చుతూ అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. చిన్న వయసులోనే కుటుంబంలో ఇద్దరు మరణించడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మిరుదొడ్డి చంద్రయ్య కుటుంబాన్ని వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,ఉపసర్పంచ్ బాలరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**కొండపాక జనవరి 28 (ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం ఉమ్మడి వెలికట్ట ఆరె కుల సంఘం ఆధ్వర్యంలో ఆరెపల్లి చౌరస్తాలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కు బుధవారం భూమి పూజ చేశారు. ఆరె క్షత్రియ సంఘం మండల అధ్యక్షులు బూరుగుల సురేందర్ రావు గ్రామ అధ్యక్షుడు ఇంగాల ముత్యం రావు ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి ఆరెపల్లి చౌరస్తా లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ మానస భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్ర శ్రీనివాస్ రావు, రవీందర్ రావు , సావిలి బాబూరావు, పురుషోత్తం రావు, బూర్గుల నరేందర్ రావు ,నల్లం మాధవరావు , ఇంగాల అనిల్ కుమార్ , కొండ్ర వెంకటేశ్వర్లు,తిరుపతి రావు కందుగుల కర్ణకర్ రావు ఇంగాల బలయ్య ,ప్రవీణ్ శ్రీనివాస్ సురేష్ కొండ్ర రామారావు,బిక్షపతి ,పలువురు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

– బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవుడు లావణ్య నరసింహారెడ్డి





**దౌల్తాబాద్, జనవరి 28: ( ప్రజా జ్యోతి )** సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఇందుప్రియల్ గ్రామంలో కాసులవాడ దివ్య కి 12 వేల రూపాయలు, కదారి స్వామి కి 44,500, సూరంపల్లిలో దాసరి పెద్ద నరసయ్య 12 వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ గడ్డం మీ స్వామి, నరసింహులు, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, బొల్లం స్వామి, బూత్ అధ్యక్షులు కుమార్, శివకుమార్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాల లోపంతోనే కాలువకు గండి

- తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి
- కాళేశ్వరం మాదిరే కాలువలకు గండ్లు పడుతున్నాయి
- కాలువను పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందిస్తాం



**తొగుట, జనవరి 28(ప్రజాజ్యోతి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా కాలువల నిర్మాణం చేపట్టడం వల్లనే నేడు తొగుట మండలం ఎల్లారెడ్డిపేట వద్ద కాలువకు గండి పడిందని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి విమర్శించారు. బుదవారం మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి లతో కలిసి మాట్లాడుతూ తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో గల మల్లన్న సాగర్ నుండి దుబ్బాక కాలువలోకి నీళ్లు విడుదల కార్యక్రమం మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలోకి రావడం వాళ్ళ మంత్రి పర్యటన రద్దు అవడంతో రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు కుటుంబంలో పుట్టిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా అధికారులు మల్లన్న సాగర్ నుండి దుబ్బాక కాలువలోకి నీళ్లు విడుదల చేశారే తప్ప, బిఆర్ఎస్ నాయకులు తాము ఏదో చీకటి రాజకీయం చేస్తున్నా మనడం, నీళ్లు ఎక్కువ మోతాదులో విడుదల చేశారని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. తూము నుండి నీళ్లు ఎంత వరకు రావాలో అంతా వరకే వస్తాయన్న కనీస పరిజ్ఞానం లేకుండా రైతులను ఆందోళనకు గురిచేసే విధంగా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. మల్లన్న సాగర్ కింద ఏర్పాటు చేసిన కాలువలు బిఆర్ఎస్ హయంలో నిర్మించినవేనని, బిఆర్ఎస్ నాయకుల కమిషన్లకు కక్కుర్తి పడిన మూలంగానే నాణ్యత లేని కాలువలు నిర్మించడం వల్ల ఆ కాలువలు కుంగిపోతున్నాయన్నారు. బిఆర్ఎస్ పదేండ్ల పాలన కమిషన్ల పాలనని జరిగిందని, గత ప్రభుత్వం తప్పును కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం వల్లనే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఛీత్కరించారని, ఇకనైనా ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని, లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలే భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. ఎల్లారెడ్డి పేట గ్రామ సమీపంలో కాలువ తెగిపోయి పంట నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, రైతుల సమస్యను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, స్థానిక అధికార యంత్రాంగం తో మాట్లాడి కాలువ పనులను పునరుద్ధరణ చేసి నీటి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచ్ లు రాంపురం రమేష్, చిక్కుడు కళావతి స్వామి, గొడుగు జయమ్మ నర్సింలు, రవీందర్, ఫిషర్మెన్ కాంగ్రెస్ నాయకులు రేపాక తిరుపతి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్కార్యాలతోనే జీవితానికి స్వార్థ కథ ప్రేమను పంచు మంచిని పెంచు బుగుడల రాములు



**నారాయణఖేడ్ జనవరి 28( ప్రజాజ్యోతి )** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సీనియర్ వి 6 పాత్రికేయులు బి రాములు సమాజానికి గురువారం మంచి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బుగుడల రాములు పాత్రికేయులతో మాట్లాడుతూ...... మానవ జీవితానికి సత్కార్యాలతోనే స్వార్థ కథ లభిస్తుందని, సమాజానికి ప్రేమను పంచి, మంచిని పెంచే విధంగా ఉండాలని సూచించారు. సమస్యలు ఏవైనా పరిష్కారంతోనే సాధ్యమవుతాయని, ద్వేషం,రోషం, పౌరుషం, పంతంతోనే జీవితాలను అంతం చేసుకోకూడదని, ఒకరిలోని ప్రేమను, మరొకరు పొందే విధంగా, ఒకరి సంతోషం కోసం, మనం నిరంతరం కృషి చేసే విధంగా ఉన్నప్పుడే స్నేహం అనుబంధం, బంధుత్వాలు, జన్మజన్మల సంబంధం వలె, ఈ జన్మలోనైనా ప్రేమ చిగురించే విధంగా హృదయంలో దాగి ఉండేదే ప్రేమ అని తెలిపారు. ఎవరో విడగొడితే విడిపోయేది కాదు ఈ ప్రేమ అని, ప్రేమకు ప్రతిరూపం మంచితనమేనని, మనమందరం సమాజానికి మంచి చేయడమే తమ లక్ష్యంగా ముందుకెళ్లాలని బుగుడల రాములు తెలిపారు. సమాజ హితం కోసం మంచి కార్యాలకు ఎవరు ఆహ్వానించిన నేను ముందుంటానని తెలిపారు.

# ఎస్సైగా చంద్రమోహన్ బాధ్యతల స్వీకరణ



**చిన్నకోడూరు, జనవరి28,(ప్రజా జ్యోతి):-** చిన్నకోడూరు మండల ఎస్సైగా చంద్రమోహన్ బుధవారం నాడు బాధ్యతలను స్వీకరించారు.ఇప్పటి వరకు పని చేసిన ఎస్సై సైఫ్ అలీని కమిషనరేట్ కు అటాచ్ చేశారు.శాంతి భద్రతలకు ఏ ఇప్పటికప్పుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తామని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్

– సంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా వడ్ల దుర్గా ప్రసాద్ నియామకం



**నారాయణఖేడ్ జనవరి 28 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జ్ , బి సత్యేందర్ ఆదేశానుసారంగా బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్ చిస్తీ ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా చైర్మన్ గా వడ్ల దుర్గాప్రసాద్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ.... దుర్గా ప్రసాద్ గతంలో పలు సంఘాలలో , పదవీస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు జిల్లాలో, డివిజన్లో, మండలాలలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి సంగారెడ్డి జిల్లా చైర్మన్ గా వడ్ల దుర్గాప్రసాద్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వడ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లా సిహెచ్ రాజ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్ చిస్తీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనొ దిన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

– ఈడీఎం ఉదయ్ కుమార్



**నారాయణఖేడ్ జనవరి 28:** సంగారెడ్డి జిల్లా మీసేవా నిర్వాహకులు తప్పనిసరిగా నియమ నిబంధనలను పాటించాలని ఈడీఎం ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం టీఎస్‌టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్‌తో కలిసి సంగారెడ్డి జిల్లా మీసేవా నిర్వాహకులతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, నియమ నిబంధనలకు అనుగుణంగానే మీసేవా కేంద్రాలను కొనసాగించాలని స్పష్టం చేశారు. కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులు చేయాలని సూచించారు. మీసేవా కేంద్రాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా మంచినీరు, కూర్చునే కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మీసేవా కేంద్రాల ప్రధాన లక్ష్యమన్నారు.


# అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

– మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్




**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 28:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా బుధవారం మెదక్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలుచేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రమే అనుమతించాలని దూరని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐలు లింగం, విఠల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్హేర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ హరి నందన్ రావు



**కల్హేర్ 28. జనవరి ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండలంలో మహదేవపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంపీడీఓ హరినందన్ రావు తనిఖీ చేశారు. ఈ మేరకు పాఠశాల రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ప్రదర్శన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ శ్రద్ధ వినయం శ్రమ కృషి తో కష్టపడి చదివి మన గ్రామానికి మన మండలానికి మన బంధువులకు మంచి భవిష్యత్తు ఇచ్చే భవితలాలకు ఆదర్శ ప్రయాణముగా ఉండాలని ప్రయత్నం చేయడమే విద్యార్థుల లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగధర్ యువ నాయకులు లక్ష్మీ పోచయ్య, ఉపాధ్యా యుడు వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలు

- ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష
- వెల్లడించిన పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి



**తాండూరు జనవరి 28 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గెట్ సమీపంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు ఖాళీగా ఉండగా, 7,8,9వ తరగతిలో ఖాళీగా ఉన్న స్థానంలో విద్యార్థులకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలలో విద్యార్థుల ప్రవేశానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా 2026-2027 విద్యా సంవత్సరంలో పైన తెలిపిన తరగతులలో విద్యను అభ్యసించడం కోసం ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. జనవరి 28 నుండి వచ్చేనెల 28 వరకు ఈ అవకాశం ఉందని చెప్పారు. విద్యార్థులకు ప్రవేశముగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, వికలాంగులకు రూ 125 రూపాయలు కాగా, జనరల్ ఓసి క్యాటగిరి విద్యార్థులు రూ 200 రూపాయల ప్రవేశ రుసుము చెల్లించాల్సింది ఉంటుందని చెప్పారు.

# తాండూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- 10వ వార్డు కౌన్సిలర్‌గా నామినేషన్ సమర్పించిన పట్లోళ్ళ నర్సింలు



**తాండూరు జనవరి 28 ప్రజా జ్యోతి :** తాండూరు పురపాలక సంఘంపై బిఆర్ ఎస్ జెండా ఎగరేస్తామని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పట్లోళ్ళ నర్సింలు పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి సమక్షంలో నామినేషన్ పత్రాన్ని సమర్పించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 15, రోజుల్లో మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. ఈ నెల 11 న జరుగనున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని చెప్పారు. తాండూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 36 వార్డుల్లో కూడ బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాండూరు మాజీ శాసనసభ్యుడు పైలెట్ రోహిత్ రెడ్డి ఆశీస్సులతో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పట్లోళ్ళ దీపా నర్సింలు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అలహాజ్ మౌలానా ఇష్తాకార్ అహ్మద్ సాబ్ గుండెపోటుతో మృతి



**బషీరాబాద్ జనవరి 28 ప్రజాజ్యోతి :** అలహాజ్ మౌలానా ముస్లిం మత గురువు బుధవారం గుండె పోటుతో మృతి చెందడం జరిగిందని వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బీహార్ రాష్ట్రానికి చెందిన అల హాజ్ మౌలానాసాహెబ్ కారీఅహ్మద్ సాబ్ 41సంవత్సరాల క్రితం బషీరాబాద్‌కు రావడం జరిగింది, బషీరాబాద్ మండల కేంద్రంలో 41సంవత్సరాలు మదర్స్ పాఠశాలలో ఎంతోమంది ముస్లిం విద్యార్థులకు బోధన చేసి మంచి ప్రయోజకులు కావడం కూడా జరిగిందని స్థానికులు తెలిపారు. గురువారము ఉదయం 10 గంటలకు బషీరాబాద్ లో అంత్యక్రియలు ఉంటాయని, మత గురువు మౌలానా ఇష్తాకార్?సాబ్ మరణించిన వార్త జీర్ణించుకోలేకపోతున్నామని బషీరాబాద్ ముస్లిం సోదరులు స్థానికులు అంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

- పరిగి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఏసిఎల్ బి ఎం.సుధీర్





**పరిగి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పరిగి మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, తొలి రోజైన బుధవారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఏసిఎల్?బి ఎం.సుధీర్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ విధానం, ఏర్పాట్లపై ఎన్నికల అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను బరిలో దింపేందుకు సిద్ధమవుతున్నాయి. రానున్న రోజుల్లో నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు.

# కుషాయిగూడలో ఇందిరమ్మ కాంటీన్‌ను పరిశీలించిన కార్పొరేటర్..

- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**కుషాయిగూడ, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** కుషాయిగూడ కోర్టు సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కాంటీన్‌ను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్‌లో ఆహార నాణ్యత, శుభ్రత, వసతుల నిర్వహణను సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన, చౌక ధరలో భోజనం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు సూచనలు చేశారు. పేదలు, కూలీలు, ప్రయాణికులు ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.

# సుప్రియ పిళ్ళై స్ కిచెన్ ఘనంగా ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** సినీ నటి, మిస్ ఇండియా సౌత్ విన్నర్, సోషల్ వర్కర్ అండ్ ఫౌండర్ సుప్రియ పిళ్ళైఏర్పాటు చేసిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ ప్రారంభోత్సవం చైతన్యపురి లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై కిచెన్ గ్రాండ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త , చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త, సీనియర్ కాంగ్రెస్ లీడర్ మందుల సూర్య కిరణ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పగిండ్ల శ్రీనివాస్ రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్, యాద శంకర్, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, ఒగ్గు బీరప్ప, రవి ముదిరాజ్, బొగ్గారపు శరత్ చంద్ర, బొగ్గారపు వరుణ్, కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లా డుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా భోజన సదుపాయాల ఏర్పాటు

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ప్రజలకు మరింత చెరువుగా అయ్యిందని, అలాగే ఎల్బీనగర్, దిల్సుఖ్ నగర్, కొత్తపేట దగ్గరలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సుప్రియ పిళ్ళైస్ కిచెన్ ద్వారా మంచి నాణ్యతతో కూడిన భోజనం, 4ఏఎం బిర్యానీ సదుపాయాలు కల్పించి తక్కువ ధరలతో అందించడం చాల సంతోషకరమని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త మాట్లా డుతూ నిత్యం రద్దీ గల ప్రాంతం, వ్యాపారులకు, చిరువ్యాపారస్తు లకు, కార్మికులకు, వివిధ రకాల అయిన ప్రజలకు మంచి నాణ్యతతో కూడిన భోజనం అందించడం అది కూడా తక్కువ రేట్లకే అందించడం చాల గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ మరింతగా అభివృద్ధి చెందాలని వారికి పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. 4ఏఎం బిర్యానీ, వెజ్



మీల్స్, నాన్ వెజ్ మీల్స్ అలాగే విభిన్న రకాల రుచులతో ప్రత్యేకమైన ఆఫర్స్ తో మీ ముందుకు వస్తుందని సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ నిర్వాహకురాలు సుప్రియ పిళ్ళైస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు కంటెంట్ క్రియేటర్, కో ఫౌండర్ రాజా పిళ్ళై, ఫిలిం యాక్టర్, కో ఫౌండర్ కానుకుంట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం మారింది.. కానీ అధికారుల తీరు మారలేదు

- హైకోర్టు మొట్టికాయలు వేసినా అక్రమ నిర్మాణాన్ని కూల్చరేం
- పోలీసుల సాకుతో కార్పొరేటర్? అక్రమ కట్టడాన్ని కాపాడుతున్న వైనం
- బీఆర్ఎస్ ఏజెంటులా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం
- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ తీరుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ధ్వజం



**బాలానగర్, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో ప్రభుత్వం మారింది.. పాలన మారింది.. కానీ కూకట్‌పల్లి జోన్ పరిధిలో మాత్రం అధికారుల తీరు మారలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ఇక్కడి అధికారులు మాత్రం ఇంకా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే నడుస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తీరుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆయన ఎమ్మెల్యేకు భయపడుతూ, అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మండిపడ్డారు.

**కోర్టు ఆదేశాలకూ బేఖాతరు :** బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అదనంగా మూడు అంతస్తులు నిర్మించిన వ్యవహారంపై యుగంధర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఈ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని సాక్షాత్తు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, జోనల్ కమిషనర్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలోనూ కమిషనర్ తాత్సారం చేయడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.

**రేపు మాపు అంటూ కాలయాపన :** అక్రమ కట్టడాన్ని కూల్చేస్తామని చెబుతూనే, నెలలు గడుపుతున్నారని యుగంధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి బందోబస్తుకు బాలానగర్ పోలీసులు సిబ్బందిని ఇవ్వడం లేదంటూ సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం కార్పొరేటర్‌ను కాపాడేందుకే పోలీసుల మీద నెపం నెట్టివేస్తూ, జోనల్ కమిషనర్ నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు. కలిసిన ప్రతిసారి ఈరోజు కూలగొడతాం.. రేపు కూలగొడతాం అని చెప్పడమే తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ ఏజెంటులా :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా పనులు కాకపోవడానికి ప్రధాన కారణం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహానే అని యుగంధర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. కమిషనర్ తీరు చూస్తుంటే ప్రభుత్వ అధికారిలా కాకుండా, బీఆర్?ఎస్? పార్టీకి ఏజెంటులా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అంటే భయం, అక్రమ నిర్మాణాలు అంటే కమిషనర్‌?కు ఎక్కడలేని ప్రియం అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కమిషనర్ తన వైఖరి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తక్షణమే అక్రమ భవనాన్ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

# కార్పొరేట్ రాజకీయాలను తరిమికొట్టాలి

- మునిసిపల్ ఎన్నికల బరిలో టిఆర్పి అభ్యర్థులు
- 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసింది
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరి శంకర్ గౌడ్



**మేడ్చల్, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** కార్పొరేట్ రాజకీయాలను మేడ్చల్ జిల్లా ప్రజలు తరిమికొట్టాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఇన్చార్జి సుధగాని హరి శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మేడ్చల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పలువురు యువకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీఆర్ పి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సుధగాని హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసి సర్పంచ్ ఎన్నికలు చేపట్టిందని అలాగే ప్రస్తుతం మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహిస్తుందని మండిపడ్డారు. మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి పూర్తిస్థాయిలో కౌన్సిలర్ అభ్యర్థులను పోటీకి బరిలో దింపుతున్నట్లు తెలిపారు. ఆయా మున్సిపాలిటీల ఓటర్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా మనవి చేశారు. ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన వారికే ప్రజలు ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న బీసీల రాజ్యాధికారం కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించారని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జరగబోయే



మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి టీ.ఆర్.పి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రధాన పార్టీలు బీసీ రిజర్వేషన్ అమలు చేయకపోవడం పై ఎందుకు మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు పటేల్, మహిళా విభాగం అధ్యక్షురాలు శాలిని, యువజన విభాగం అధ్యక్షులు అరుణ్ పటేల్ , కార్మిక విభాగం అధ్యక్షులు సాయికుమార్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ విక్రం యాదవ్, ముత్యాల శంకర్ యాదవ్, రాంప్రసాద్, శ్రీధర్ యాదవ్, కూకట్పల్లి సోషల్ మీడియా ఇన్చార్జ్ దుర్గాప్రసాద్, కుత్బుల్లాపూర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గజం శ్రీనివాస్, జిల్లా మండలాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు..

# 3 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :** గోల్నాక ప్రాంతానికి చెందిన దుర్గళ్ళ గణేష్ సతీమణి రేణుక కి నిమ్స్ ఆస్పత్రి వైద్యులు అత్యవసరంగా శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో, వైద్య ఖర్చులకు ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కుటుంబ సభ్యులు సంప్రదించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా, రేణుక కి ప్రభుత్వం నుండి 3 లక్షల రూపాయల విలువైన ఎల్ ఓ సి మంజూరు అయ్యింది.బుధవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరైన ఎల్ ఓ సి ను రేణుక కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దాల నరసింహ, సంకి రవీందర్, మురళీ ముదిరాజ్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రేణుక త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవనం కొనసాగించాలని ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు



**చేవెళ్ల, జనవరి 28 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మండలం చన్వెల్లి గ్రామంలో ఈ నెల 30, 31 తేదీలలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... చన్వెల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడా పోటీలకు వివిధ గ్రామాల నుంచి ఎంపికైన క్రీడాకారులు సకాలంలో హాజరై, తప్పనిసరిగా ఆధార్ కార్డు సమర్పించాలని సూచించారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.

సీఎం కప్‌లో నిర్వహించే క్రీడలు : అథ్లెటిక్స్: 100 మీటర్లు, 200 మీటర్లు (బాలురు, బాలికలు), జంపింగ్: లాంగ్ జంప్ (సీనియర్, జూనియర్ -- బాలురు, బాలికలు),త్రోస్: జావలిన్, షాట్‌పుట్ (సీనియర్, జూనియర్ -- బాలురు, బాలికలు),కబడ్డీ, ఖో-ఖో (జూనియర్, సీనియర్ -- బాలురు, బాలికలు),వాలీబాల్: అండర్--18 (బాలురు, బాలికలు) ఇండోర్ గేమ్స్: చెస్ (సబ్ జూనియర్స్ -- బాలురు & బాలికలు) నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ పురం దాస్, ఎస్సై వనం శిరీష, పీఈటీ సంధ్య, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజాపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కూకట్ పల్లి పోలీసులు

- చైనా మాంజాను నిల్వ ఉంచిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు
- కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు



**కూకట్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :** చైనా మాంజా వలన మరో పసిప్రాణాన్ని బలిగొన్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ విషాద ఘటన నేపథ్యంలో కూకట్ పల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు. గాలిపటాల పండుగ వేళ మరిన్ని ప్రాణాలు గాలిలో కలవకుండా ఉండేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి మూడు బృందాలుగా వీడి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బుధవారం మూసాపేట, ప్రశాంతినగర్, కూకట్‌పల్లి, షంషీగూడ, వివేకానందనగర్ తదితర ప్రాంతాల్లో చైనా మాంజాను తొలగించారు. నైలాన్ లేదా సింథటిక్ దారంతో తయారయ్యే ఈ మాంజా మనుషులకే కాకుండా, పక్షులకు కూడా ప్రాణాంతకంగా మారుతోందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే. బాలరాజ్



**కూకట్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నూతన ఇన్?స్పెక్టర్?గా బాధ్యతలు స్వీకరించిన కే. బాలరాజ్‌ను హైదర్‌నగర్ డివిజన్ యువజన నాయకులు డి. నిఖిల్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. జాకీర్ షరీఫ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఇన్?స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. గచ్చిబౌలి పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. దీనికి స్పందించిన ఇన్?స్పెక్టర్ కే. బాలరాజ్ ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తానని, యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

## బందనకల్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

ముస్తాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో బుధవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , ఉప సర్పంచ్ సుమన్ , మండల పశు వైద్యాధికారి డాక్టర్ నిఖిల పాల్గొన్నారు. అలాగే మండల పశు వైద్య సిబ్బంది విజయ్, గోపాలమిత్ర సూపర్వైజర్ రాములు, గోపాలమిత్రలు భాస్కర్,





శ్రీకాంత్, సంతోష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని పశువులకు అవసరమైన చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దూడలకు నట్టల మందును తాగించి పశువుల ఆరోగ్య సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఉచిత శిబిరంతో గ్రామంలోని పశుపాలక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## అమ్మ ఫౌండేషన్ గుంటుపల్లి చెరువు తండాలో 50 కిలోల బియ్యం వితరణ.....

ఎల్లారెడ్డిపేట జనవరి 28( ప్రజాజ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని గుట్టపల్లి చెరువు తండాలో గుగులోతు రవి అకాల మరణం చెందడంతో మృతుని భార్య మంజుల కూతురు స్రవంతి చిన్న కూతురు చిట్టి కుమార్ దినేష్ తల్లిదండ్రులైన హరి సింగ్ పోషణ భారంగా ఉండడం చేత అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళి గౌడ్ దృష్టికి తీసుకురావడంతో తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆర్థిక పరిస్థితి తెలుసుకొని



ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి నాయక్ ,పుణ్యా నాయక్, గుగులోత్ మోహన్ , జవార్ నాయక్ ,బడే రమేష్ పశువుల శంకర్ ,రాధారపు శంకర్ గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు.

వేములవాడ, జనవరి,28,(ప్రజాజ్యోతి). వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు... రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు....రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్



సూచించారు..గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వంవేములవాడఅభివృద్ధినివిస్మరించిందనిఅన్నారు... వేములవాడపట్టణంలోజరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులకుఅండగా ఉండాలని పిలుపునిచ్చారు...

## ఎల్లారెడ్డిపేట అడవుల్లో చిరుత సంచారం.....

ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని అటవీ గ్రామాల ప్రాంతాలకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పంట పొలాలకు వెళ్లే వారి గుంపులు



గుంపులుగా వెళ్లాలి. సాయంత్రం తొందరగా ఊర్లోకి వచ్చే విధంగా చూడాలని దేవుని గుట్ట తండా, గుండారం తిమ్మాపూర్ బాక్రుపల్లి తండాలో మద్దిమల్ల తండా గుంట పెల్లి చెరువు తండా ,అల్మాస్పూర్ అటవీ ప్రాంతంలో చిరుత సంచారిస్తుందని వ్యవసాయ దారులు రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ వారు విజ్ఞప్తి చేస్తున్నారు

## మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం....



ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉత్తమ మండల విద్యాధికారిగా శ్రీకృష్ణ హరి కలెక్టర్ చే అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మండల వనరుల కేంద్ర సిబ్బంది కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో సిఆర్పి లో జల్లి చంద్రయ్య ,ఉపేందర్, శ్రీనివాస్, రాజు, లావణ్య ,రోషిని, రమేష్ పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ ను గెలిపించండి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, జనవరి 28( ప్రజాజ్యోతి) నగర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.కరీంనగర్ నగరంలోని ఐదవ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం రోజున ప్రారంభించి ఈ నెల 11 వ తేదీన జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదె రూప- శ్రీనివాస్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను వారు కోరారు. పార్టీ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదే రూప- శ్రీనివాస్ లతోపాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. మొదటగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వారు. అనంతరం డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని రాబోవు రోజుల్లో నగరాన్ని అభివృద్ధి చేసేది కూడా బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నగరానికి రెండు రూపాయల కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో దుర్షేడ్,గోపాలపూర్, బొమ్మకల్ ఈ ఐదు ఆరు ఏడు డివిజన్లకు సంబంధించి మెజార్టీ ఇచ్చారని ప్రస్తుత ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీ ఇచ్చి





బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదే రూప- శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి, కరీంనగర్ రూరల్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, డివిజన్ నాయకులు సుంకిశాల సంపత్ రావు, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు వెంగల్ దాస్ శ్రీనివాస్, తోట కిరణ్, కాల్వ అశోక్, గోనె నరసయ్య, శ్రీకాంత్, కిరణ్ కుమార్, ఈశ్వర్, లచ్చన్న, సందీప్, అజయ్ గౌడ్, సాయి, కృష్ణ, నాగరాజు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా చేయాలి

### ముఖాముఖి కార్యక్రమంలో మంత్రులు

కరీంనగర్ బ్యూరో, జనవరి 28 (ప్రజాజ్యోతి)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కైవసం చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో ముందుకు సాగుతోందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఆశావహులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ప్రతి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పలుమార్లు సర్వేలు చేయించారని, కార్యకర్తలందరినీ కలుపుకొని వెళ్లడమే పార్టీ లక్ష్యమన్నారు. గెలిచే అభ్యర్థుల ఎంపికపై జిల్లా నాయకత్వం అంతా ఒకే అభిప్రాయంతో ఉందని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, అల్లూరి లక్ష్మణ్ కుమార్ ఒకటే ఇంట్రెస్ట్ ఉందని, అది కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయడమేనని శ్రీధర్ బాబు తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా అందరూ ముందుకు సాగాలని, సమిష్టి కృషితో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సోనియా గాంధీ ఆశయాల ఫలితంగానే తెలంగాణ ప్రజల అదృష్టం మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. టీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి దెబ్బతిందని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల్లో 70 శాతం మంది కార్యకర్తలు గెలిచిన విషయాన్ని ప్రస్తావిస్తూ, మున్సిపల్ ఎన్నికల తర్వాత కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేయాలని జిల్లా నాయకత్వానికి సూచించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం గ్రామాల మాదిరిగానే పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం లక్ష్యమని స్పష్టం చేశారు. 66 వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక కోసం సర్వే జరుగుతుందని, ఆశావహులు తమ బలాబలాలను అంచనా వేసుకోవాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రైతు భరోసా, రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి





పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. టికెట్ ఎవరికివచ్చినా అందరూ కలిసి సమన్వయంతో గెలిపించాలన్నారు.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ కాంగ్రెస్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్‌తో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమరం షురూ

### కరీంనగర్ మేయర్ పీఠంపై బీఆర్ఎస్-కాంగ్రెస్-బీజేపీ గురి

కరీంనగర్, (ప్రజాజ్యోతి) బుధవారం నుండి నామినేషన్ల పర్వం మొదలయింది. మేయర్ పీఠం కైవసం చేసుకోవడం కోసం బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బి జె పి వ్యూహాలు రచిస్తున్నాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కేంద్రంగా రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకోవడంతో నగర రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార, ప్రతిపక్ష వ్యూహాలతో పాటు తెరవెనుక ఆశావహుల కదలికలు చర్చనీయాంశంగా మారాయి.

తెర వెనుక ఆశావహుల ప్రచారం వార్డుల వారీగా కదలికలుఇప్పటినుంచే ఆశావహులు వార్డులలో పర్యటనలు, మద్దతుదారుల సమావేశాలు ప్రారంభించారు. పార్టీ టికెట్లు ఇంకా ఖరారు కాకపోయినా, “సెలెక్ట్–ఎలెక్ట్” ఫార్ములాతో తమ బలాన్ని చాటుకునే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ముఖ్య నేతల దృష్టిని ఆకర్షించేందుకు సర్వేలు, నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

మందు–విందులతో ఓటర్లకు ఎర?రాజకీయ వర్గాల్లో చర్చ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఓటర్లను ఆకట్టుకునేందుకు పలు మార్గాలు వినియోగిస్తున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే పార్టీలు మాత్రం ప్రజాసమస్యలు, అభివృద్ధి హామీలతోనే ప్రజల్లోకి వెళ్తామని చెబుతున్నాయి. ఈ అంశంపై ఎన్నికల సంఘం నిఘా మరింత పెరిగే అవకాశముంది.

బీఆర్ఎస్ నుంచి గంగుల కమలాకర్ వ్యూహం బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి గంగుల కమలాకర్ కీలక వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. నగరంలోని తనకున్న స్థానిక బలం, వార్డు స్థాయి నాయకత్వాన్ని సమన్వయం చేస్తూ పాత క్యాడర్‌ను యాక్టివ్ చేయడంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రధాన అస్త్రంగా మలచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

బీజేపీ నుంచి బండి సంజయ్ ఎంట్రీ ప్రభావం? హార్డ్ కోర్ ఓటర్లపై ఫోకస్ బీజేపీ తరఫున కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. నగరంలో బీజేపీకి ఉన్న కోర్ ఓటు బ్యాంక్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, యువతను ఆకర్షించే అంశాలపై పార్టీ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ రాజకీయాలను స్థానిక అంశాలతో మేళవించి ప్రచారం చేయాలనే యోచనలో బీజేపీ ఉంది. కాంగ్రెస్ మంత్రుల సమన్వయ వ్యూహం సర్వేలు–సమన్వయం–సెలెక్ట్ ఎలెక్ట్ ఫార్ములా కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. 66 వార్డుల్లో సర్వేలు, కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగా గెలిచే అభ్యర్థులను ఎంపిక చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రధాన ఆయుధంగా మార్చాలని పార్టీ భావిస్తోంది. రసవత్తరంగా మారనున్న నగర రాజకీయాలు ఎవరి వ్యూహం ఫలిస్తుంది? మూడు ప్రధాన పార్టీల ప్రతిష్ట, నాయకుల వ్యక్తిగత ఇమేజ్‌లు, తెర వెనుక కదలికలు——అన్నీ కలసి కరీంనగర్ మున్సిపల్ సమరాన్ని ఆసక్తికరంగా మార్చుతున్నాయి. చివరకు మేయర్ పీఠం ఎవరి ఖాతాలో చేరుతుందన్నది రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ కదలికలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## ప్రారంభానికి సిద్ధమైన భవితా సెంటర్

ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద కొత్తగా తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భవిత సెంటర్ ప్రత్యేక దివ్యాంగుల అవసరాల కోసం ఏర్పాటుచేసిన భవనంలో అన్ని అంగులతో నిర్మించారు. దీనిని త్వరలో ప్రారంభిస్తామని మండల విద్యాధికారి కృష్ణ హరి తెలిపారు.



# అక్షర 'దీపిక'.. చిన్నారుల పాలిట విద్యా కల్పవల్లి!

- నర్రశాలపల్లి పాఠశాలలో ఆటపాటల బోధన
- వృత్తి పట్ల అంకితభావం..
- చిన్నారుల ప్రగతే పరమావధి

ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 28: బాల్యం అనే బంకమట్టికి అక్షర రూపం ఇస్తూ.. చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు ఆ ఉపాధ్యాయురాలు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి పరిధిలోని నర్రశాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ–ప్రైమరీ టీచర్‌గా పనిచేస్తున్న దీపిక, తనదైన శైలిలో బోధన చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల అంటే





కేవలం చదువు మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ వికాస కేంద్రమని ఆమె నిరూపిస్తున్నారు.

ఆటపాటల సందడి..

సాధారణంగా పాఠశాల అంటే భయపడే చిన్నారులకు, దీపికా టీచర్ దగ్గరకు వెళ్లడమంటే ఎంతో ఇష్టం. తరగతి గదిని ఒక ఆటస్థలంగా మారుస్తూ, పాటల ద్వారా వర్ణమాలను నేర్పిస్తూ చిన్నారుల మనసు గెలుచుకుంటున్నారు. ప్రభుత్వం సమకూర్చిన విద్యా ఉపకరణాలను (TLM) అద్భుతంగా వినియోగిస్తూ, కఠినమైన విషయాలను సైతం సులభంగా అర్థమయ్యేలా వివరిస్తున్నారు.

తపన.. అన్వేషణ..

వృత్తిలో చేరిన నాటి నుంచి నేటి వరకు అదే ఉత్సాహంతో పనిచేస్తున్న ఆమె, నిత్యం విద్యార్థుల జ్ఞాన ప్రగతి కోసమే పరితపిస్తారు. పిల్లలు పలకపై అక్షరాలు దిద్దుతుంటే, వారి కళ్లలో కనిపించే ఆనందమే తన విజయమని ఆమె భావిస్తారు. నర్రశాలపల్లి పాఠశాలకు ఒక 'చిరు దివ్వె'లా మారి, జ్ఞాన జ్యోతులను వెలిగిస్తున్న దీపిక కృషిని స్థానికులు, తోటి ఉపాధ్యాయులు కొనియాడుతున్నారు.

అంకితభావానికి నిలువుటద్దం:

కేవలం బోధనకే పరిమితం కాకుండా, ప్రతి విద్యార్థి వ్యక్తిగత ప్రగతిని పర్యవేక్షిస్తూ, వారు క్రమశిక్షణతో పెరిగేలా శ్రద్ధ తీసుకుంటున్నారు. "విద్యార్థులే నా ప్రపంచం.. వారి ఎదుగుదలే నా పరమావధి" అంటూ ఆమె చేస్తున్న కృషి ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం....

ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉత్తమ మండల విద్యాధికారిగా శ్రీకృష్ణ హరి కలెక్టర్ చే అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మండల వనరుల కేంద్ర సిబ్బంది కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో సిఆర్పి లో జల్లి చంద్రయ్య ,ఉపేందర్, శ్రీనివాస్, రాజు, లావణ్య ,రోషిని, రమేష్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కొనరావుపేట: జనవరి.28(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో అనారోగ్య కారణాలచే ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్న



లబ్ధిదారులు బాస పోచవ్వ,60 వేలు మారుపాక గణేష్,25 వేల రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉపసర్పంచ్ లంబరాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ ,మాజీ ఎంపిటిసి రాజయ్య ,కళ్యాణ్ ,మనోహర్,అజ్జు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ,జనవరి 28 (ప్రజాజ్యోతి): మహారాష్ట్ర, నాందేడ్ లో ఈనెల 29 నుండి జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి నెట్ బాల్ (అండర్ 14 ) విభాగంలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర, బాలికల జట్లకు చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) విద్యార్థులు పిట్టల మమత, బండ ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ



విద్యార్థులు ఈ నెల 16 తేదీన ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్ల తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ ఏ. సత్యనారాయణ అభినందించారు. క్రీడలను ప్రోత్సహిస్తు జాతీయ, రాష్ట్ర క్రీడాకారులను తయారు చేస్తు చొప్పదండి మండలానికి పేరు తెస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణను, విద్యార్థులను మండల విద్యాధికారి ( మండల ఎస్జీఎఫ్ చైర్మన్) పి. మోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 21వ డివిజన్‌లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల




**ఖమ్మం ప్రతిరోజు ప్రజాజ్యోతి** ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

---

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 96 మంది లబ్ధిదారులు.. రూ.36.77 లక్షల చెక్కులు పంపిణీ



**నేలకొండపల్లి, జనవరి 28 ప్రజా జ్యోతి:** తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వం ప్రతీ పేద వాడికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. అభాగ్యుల పట్ల సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని అన్నారు. అనేక మంది నిరుపేదలకు వైద్యం కోసం ఖర్చు చేస్తుందని అన్నారు. మండలం లో 96 మంది లబ్ధిదారులకు రూ.36.77,500 విలువైన చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, భద్రయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, నల్లాని మల్లిఖార్జున్, జెర్రిపోతుల అంజిని, నంబూరి రామారావు, బైరు లక్ష్మినారాయణ, బచ్చలకూరి నాగరాజు, పసుపులేటి శ్రీలత, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, ఆయా పంచాయతీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

---

# బాలుడు మృతికి కారణమైన ఇద్దరికీ ఏడేళ్లు జైలు శిక్ష

**కల్లూరు, జనవరి: 28 ప్రజా జ్యోతి** బాలుడు మృతికి కారణమైన ఇద్దరికీ ఏడేళ్లు జైలు శిక్ష విదిస్తూమొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు, గౌరవ న్యాయమూర్తి: కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. వివరాలలోకి వెళ్తే 2022 ఆగస్టు 21న కల్లూరు మండలం శాంతినగర్ కాలనీలో కంచపోగు పెద్ద సత్యం ఇంట్లో జరుగుతున్న పెండ్లి శుభకార్యానికి ఫ్లడ్లైట్స్ కోసం విద్యుత్ స్తంభం నుండి లాగిన సర్విస్ వైరును నిర్వక్ష్యంగా కిందకు వదిలేసి నా కొడుకు కొత్తపల్లి రాణా హుస్సేన్ (8సం) చావుకు కారకులైన కంచపోగు పెద్ద సత్యం, కంచపోగు నరేష్, కంచపోగు లక్ష్మయ్య (ఎలక్ట్రిషియన్) లపై తగు చర్యలు తీసుకోవాలని తల్లి కొత్తపల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అనంతరం న్యాయస్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. ఊ2 కంచపోగు నరేష్ మృతి చెందటంతో ఊ1కంచపోగు పెద్ద సత్యం, ఊ3 కంచపోగు లక్ష్మయ్య కు జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ సి.హెచ్. హనోక్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్.పి. జ్యోతిబసు ఎస్సై కె. శ్రీకాంత్, హోంగార్డ్ మహమ్మద్ అయూబ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

---

# కంటే కూతుర్నే కనాలి

- ఘనంగా తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు



**చర్ల ,జనవరి 28:(ప్రజాజ్యోతి ) :** చర్ల మండలంలో బుధవారం ఓ కూతురే తన తండ్రికి కొడుకై తలకొరివి పెట్టిన సంఘటన చర్ల మండలోని పాత చర్ల అంబేద్కర్ నగర్ లో జరిగింది. అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన చింతల రాంబాబు, కమల కుమారి దంపతులకు ఒక కుమార్తె భారతి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తన తండ్రి అయిన చింతల రాంబాబు వయస్సు (54) తీవ్ర అస్వస్థకు గురై బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కుమారుడు లేని తన ఇంటిలో సాంప్రదాయబద్ధంగా కొరివి పెట్టాల్సిన బాధ్యత పెద్ద కుమార్తె భారతి తీసుకొని తన తండ్రికి ఘనంగా భారీ జన సందోహంతో ఊరేగింపుతో అంత్యక్రియలు నిర్వహించి కన్నతండ్రి రుణం తీర్చుకుంది .ఈ సంఘటన చూసిన చర్ల మండల అంబేద్కర్ నగర్ గ్రామప్రజలు కంటే కూతుర్నే కనాలి అంటూ అభినందిస్తున్నారు.

---

### పాల్వంచ డివిజన్ కార్యాలయంలో

# మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 28 :ప్రజా జ్యోతి** కొత్తగూడెం నగరపాలక సంస్థ పాల్వంచ డివిజన్ కార్యాలయం లో మొదటి రోజు బుధవారం ఒక నామినేషన్ దాఖలైంది. ఎనిమిదో వ డివిజన్ కు చెందిన కాంపెల్లి సంధ్య బీఆర్ఎస్ పార్టీ తరపున తన నామినేషన్ పత్రాన్ని సంబంధిత అధికారికి అందచేశారు. మొత్తం 35 నామినేషన్ పత్రాలను వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు మొదటి రోజు తీసుకోగా అందులో ఒకటి మాత్రమే దాఖలైంది. బుధవారం పదకొండు గంటల నుండే పాల్వంచ డివిజన్ కార్యాలయం వద్ద నామినేషన్ తీసుకునే వారి సందడి తో కార్యాలయ ప్రాంగణం కొలహాలంగా మారింది. పాల్వంచ డివిజన్ కార్యాలయం లో మొత్తం తొమ్మిది కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కౌంటర్ కు మూడు డివిజన్ లను కేటాయించి, వాటి ద్వారా నామినేషన్ పత్రాలను అభ్యర్థులకు అందచేశారు.

---

### నిత్యజీవితములోని బోధనలో

# సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి

చైతన్యజైని జిల్లా విద్యాశాఖ అధికారి ఖమ్మం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాని ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ,సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని,ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు,గూగుల్ డాక్యుమెంట్లు,గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని ఈ శిక్షణ చాలా ఉపయోగకరం- సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి,ఖమ్మం,కరోనా సమయంలో,కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది.నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి.ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది.మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్ ను, ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

---

# పనులు శర వేగంగా పూర్తిచేయాలి

- మెరుగైన వైద్య సేవలు అందించండి - జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ



**నేలకొండపల్లి, జనవరి 28 ప్రజా జ్యోతి:** ఆసుపత్రి అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు. మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం, చెరువుమాధారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం తనీఖీ చేశారు. తొలుత రికార్డులను పరిశీలించారు. హస్పిటల్స్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. రూ.15 లక్షలతో పూర్తి చేసిన పనులను ఆమె పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ' ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు, గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ని కలియతిరిగారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని సీనియర్ రెసిడెంట్స్ వైద్యుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో విద్యుత్ సమస్య ను తీర్చేందుకు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. చెరువుమాధారం హస్పిటల్ లో నిర్మిస్తున్న షెడ్ పనులను ఫిబ్రవరి రెండో వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, శ్రవణ్ కుమార్ , సర్పంచ్ లు వెంకటలక్ష్మి, అమరగాని ఎల్లయ్య, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఫిర్యాదుల వెల్లువ..**

పట్టణంలో వీధి కుక్కల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని నివారించాలని మాలమహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాషం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి దర్జా గా నిర్మాణాలు చేస్తున్నారని ఆఫ్ పార్టీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. రహదారుల ను ఆక్రమించి వ్యాపారులు ప్రత్యేక దుకాణాల ను ఏర్పాటు, చేసి అద్దెలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు.

---

### ఎర్రగుంట పీహెచ్‌సీని

# తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్

- వైద్య సేవలపై సమీక్ష.. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచన
- గర్భిణీల నమోదు, మందుల నిల్వ, పాఠశాల ఆరోగ్య పరీక్షలపై ఆదేశాలు




**అన్నపురెడ్డిపల్లి, జనవరి 30,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి ప్రియాంకను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గర్భిణీల నమోదు చేసి పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సదుపాయాల కోసం రామవరం మాతా శిశు కేంద్రానికి పంపించాలని తెలిపారు. రక్తపోటు, మధుమేహ మందులను ప్రజలకు క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు.మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పిల్లల్లో రక్తహీనత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మంచి ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలని తెలిపారు. జనవరి 30 నుంచి ప్రారంభమయ్యే కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి గ్రామంలో అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అలాగే పీహెచ్‌సీలో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు స్థానిక సర్పంచ్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ తనిఖీలో వైద్యాధికారి ప్రియాంక, వాణి, ఎస్తేరు రాణి, మోహన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

---

# గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఏరియా జిఎంకు సన్మానం



**కొత్తగూడెం సింగరేణి (సింగరేణి) జనవరి 28:** కొత్తగూడెం ఏరియా లో జిఎం గా విధులు నిర్వహిస్తున్న ఎం.షాలేం రాజు గణతంత్ర దినోత్సవం నాడు కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సింగరేణి సెంట్రల్ ఫంక్షన్ ప్రకాశం స్టేడియంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం ఉదయం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని జిఎం చాంబర్ లో జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజును శాలువ కప్పి ఘనంగా సన్మానించిన కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియా ఎఐటియుసి నాయకులు. ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు, నాణ్యమైన బొగ్గు రవాణా, కార్మికుల భద్రతా చర్యల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఈ గుర్తింపు లభించినట్లు ఎఐటియుసి నాయకులు అన్నారు.మరియు కార్మిక కాలనీల్లో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో, ఆవిధంగా ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లోనూ పలు సంక్షేమ కార్యక్రమాలు అందించారని,

జీఎం షాలేం రాజును కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని ఎఐటియుసి నాయకులు అన్నారు,ఈ సందర్భంగా ఆయనకు గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య,వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు,క్రిస్టోఫర్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హుమాయూన్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, భుక్య రమేష్, నాయకులు మండల రాజేశ్వరరావు, మల్లికార్జున్, సురేందర్ రెడ్డి, తతిదారులు పాల్గొన్నారు.

---

### నామినేషన్ సెంటర్లను

# పరిశీలించిన నోడల్ అధికారిణి

- జడ్పీ సీఈవో దీక్ష రైనా



**ఖమ్మం వైరా: జనవరి 28 ప్రజా జ్యోతి** వైరా పురపాలక ఎన్నికల నామినేషన్ కేంద్రాలను బుధవారం ప్రత్యేక మోడల్ అధికారిణి, జడ్పీ సీఈఓ దీక్ష రైనా పరిశీలించారు. తొలుత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం, తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించారు. తాసిల్దార్ సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ గురులింగంతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం నామినేషన్ సెట్లను సేకరించాలని సూచించారు. అభ్యర్థులు పాటించాల్సిన నియమాలను తెలియజేస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నామినేషన్ల సెట్లను పూర్తిగా పరిశీలించి ఆమోదించాలని తెలిపారు. ఆమె వెంట చింతకాని ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు. మొదటి రోజు రెండో వార్డ్ నుంచి ఒకటి, 11 వ వార్డు నుంచి ఒకటి మొత్తం 2 నామినేషన్లు దాఖలయ్యాయి.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన

# సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో సుమారు 18 లక్షలతో అంతర్గత మూడు సిసి రోడ్ల పనులను బుధవారం గ్రామ సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. మంచి క్వాలిటీ మెయింటైన్ చేస్తూ సీసీ రోడ్లను వేయాలని ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకొని తండావాసులు సంతోషంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ భీంల, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా వెంగల్, వార్డు మెంబర్ గుగులోతు నరేష్, భూక్యా చందల్, భూక్యా కుమార్, పాల్గొన్నారు.

## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

**మొదటిపేజీ తరువాయి..**

అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత



కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థాలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

### దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

హైదరాబాద్,జనవరి28(ప్రజాజ్యోతి): ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉ ండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్ధాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు.

# బరితెగిస్తున్న ఇసుక వ్యాపారులు



## ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో అక్రమ దందా
## నేరుగా తహసిల్దార్ సంతకం ఫోర్జరీ
## టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఈ తతంగం
## నిద్రావస్థలో అటవీ అధికారు లు
## అప్రమత్తమైన పోలీసులు
## సిరికొండ లో రెండు ట్రాక్టర్లు సీజ్
## ఇద్దరు ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 28, (ప్రజా జ్యోతి): ఇసుక వ్యాపారులు బరితెగిస్తు న్నారు. ఎంతటికైనా తెగించి వ్యాపారం యధావిధిగా కొన సాగిస్తున్నారు. నేరుగా అటవీ టైగర్ జోన్ రేంజ్ ప్రాంతం నుం చి జోరుగా ఇసుకను తరలిస్తు న్నారు. ఇందిరమ్మ ముసుగులో ఈ అక్రమ దందాకు పాల్పడు తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేర ట అటవీ ప్రాంతం నుండి తీసు కొని వచ్చి ఈ ప్రాంతంలో అధి క ధరలకు విక్రయిస్తున్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ ఇసుక రవాణాపై అటవీశాఖ అధికారులు నిద్రపోతున్నారు. ఇక పోలీసులు అప్రమత్తమ య్యారు. ఇసుక వ్యాపారులపై కొరడా జళిపిస్తు న్నారు. ఇసుక వ్యాపారులు బరితెగించి చివరి కి అధికారుల సంతకాలను సై తం ఫోర్జరీ చేసి అనుమతులు ఉన్నాయంటూ బుకాయిస్తు అ ధికారుల ను తప్పుదోవ పట్టి స్తున్నారు.

పోలీసులు రంగం లోకి దిగి ఇసుక ట్రాక్టర్లను తని ఖీలు చేయగా నేరుగా ఓ తహ సిల్దార్ సంతకం ఫోర్జరీ చేసిన అనుమతి పత్రాలు బయట ప డ్డాయి. ఇందిరమ్మ ఇళ్లకు ఇసు క ప్రభుత్వం అతి తక్కువ ధర కు సరఫరా చేస్తోంది. దీనిని ఆ సరాగా చేసుకుని ఇసుక వ్యా పారులు టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుండి వాగులు, వంక ల నుండి ఇసుకను తోడుకొని ఈ ప్రాంతంలో ఇందిరమ్మ అ నుమతుల పేరట పత్రాలు చూ పిస్తూ పెద్ద ఎత్తున విక్రయిస్తు న్నారు. ఇసుక అక్రమంగా తర లిపోకుండా అధికారులు కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నా రు. అయినప్పటికీ ఇసుక వ్యా పారులు బరితెగించి అక్రమ వ్యాపారాన్ని యధావిధిగా కొ నసాగిస్తున్నారు. ఇసుక ప్రాం తాలు ఈ ప్రాంతంలో లేకపోవ డం వల్ల ఇచ్చోడ మండలం భావోజి పేట్ గ్రామ సమీపంలో ఉన్న వాగు నుంచి ఇసుకను తీ సుకోవడానికి ఒక పాయింట్ గా గుర్తించి జిల్లా కలెక్టర్ నుండి అనుమితి ఉత్తర్వులు పొందా రు. ఈ ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు ఆ ఇసుక పాయింట్ నుంచి ఇ సుకను తోడుకోకుండా ఇతర అటవీ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో తరలించడం వల్ల గత నెల రోజుల క్రితం అటవీ ఆ శాఖ అధికారులు అడ్డుకొని ఉన్నతాధికారులకు ఫిర్యాదు లు చేశారు. కొన్ని రోజులు ఇ సుక రవాణా నిలిపి వేశారు. గుర్తించిన పాయింట్ నుండి వ్యాపారులు అక్కడి నుండి ఇసుకను తీసుకు పోకుండా అటవీ ప్రాంతంలో ఉన్న వాగు లు, వంకల నుండి తోడు కొని ఇసుకను బయట మార్కెట్లో అ ధిక రేట్లకు విక్రయిస్తున్నారు. తనిఖీలకు వచ్చిన అటవీ శాఖ అధికారులకు, ఉద్యోగులకు అ నుమతి పత్రాలను చూపిస్తూ భూకాయిస్తూ తరుచూ తప్పిం చుకుంటున్నారు. అయితే గత 27 న (మంగళవారం) సిరికొం డ మండలంలోని కొండాపూర్ రోడ్డు వద్ద సిరికొండ ఎస్ ఐ పూ జా తన సిబ్బందితో వాహనా లు తనిఖీ చేస్తుండగా ఇసుక ను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల ను ఆపి తనిఖీ చేశారు. దీనికి వ్యాపారులు సిరికొండ తహసి ల్దార్ ఇసుక తరలించ డానికి అనుమతి ఇచ్చిన పత్రాలు చూపెట్టారు. ఇవి అనుమానం వచ్చి ఆ పత్రాలను సం బంది త తహసిల్దార్ తుకారాం కి వా ట్సప్ ద్వారా పంపించారు. ఆ పత్రం నేను జారీ చేయలేదు అ ని తహసిల్దార్ తేల్చి చెప్పారు. దీంతో అవి బోగస్ అని తేలిం ది. తహసిల్దార్ సంతకం ఫోర్జరీ చేసి తప్పుతోవ పట్టించి నట్లు తేలింది. దీంతో గుగ్గిళ్ళ దీపా బాయి w/o హనుమంతు r/o కొండాపూర్, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోడానికి ట్రాక్టర్ ద్వారా రెం డు ట్రిప్పుల ఇసుకను వాయి పేట్ అటవీ ప్రాంతంలో నుండి కొండాపూర్ కు తీసుకో వెళ్ల డా నికి ట్రాక్టర్ నెంబర్ TG01A 3 812 మాత్రమే అనుమతి ఇ వ్వడమైనదని,TS01UA 935 9, TS01UA 7063 ట్రాక్టర్ల య జమానులు తాను ఇచ్చిన అ నుమతి పత్రాలను ఫోర్జరీ చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తు న్నారని ఫిర్యాదు ఇవ్వగా సిరి కొండ గ్రామానికి చెందిన ఇద్దరు ట్రాక్టర్ యజమానులపై ఎస్ ఐ సిరికొండ కేసు నమోదు చేశా రు. ఇచ్చోడ సిఐ దర్యాప్తు చేప ట్టి బుదవారం వారి వద్ద నుండి ఫోర్జరీ చేసిన పత్రాలను , ట్రాక్ట ర్లను స్వాధీనం చేసుకొని నింది తులై సిద్దవేణి అభిలాష్(అభి), మొహమ్మద్ రిహాన్ లను అరే స్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు పోలీసులు తెలిపారు.

### ముని్సపల్ ఎన్నికల్లో సీఎం ప్రచారం

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై
# స్పీకర్ విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి-ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై, ఆయన స్పీకర్ కు వినతిపత్రం అందజేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దానం నాగేందర్ ఘాటుగా ఖండిస్తూ, ఆ పిటిషన్‌ను కొట్టి వేయాలని స్పీకర్‌ను కోరారు. అఫిడవిట్‌లో దానం నాగేందర్




తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, అలాగే పార్టీ తనను సస్పెండ్ చేసినట్లు సమాచారమూ అధికారికంగా తనకు అందలేదని స్పష్టం చేశారు. మార్చి 2024లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి హాజరైన విషయాన్ని అంగీకరించినప్పటికీ, అది పూర్తిగా వ్యక్తిగత హోదాలో జరిగినదేనని చెప్పారు. ఒక పార్టీ సమావేశానికి వ్యక్తిగతంగా హాజరవడమే ఫిరాయింపుగా పరిగణించడాన్ని ఆయన తప్పుబట్టారు. మీడియా కథనాల ఆధారంగా తాను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావించడం అనుచితమని, ఆ నిర్ధారణకు చట్టపరమైన ఆధారాలు లేవని చెప్పారు. అనర్హత పిటిషన్ రాజకీయ ప్రయోజనాల కోసం దాఖలు చేయబడిందని వాదించిన దానం నాగేందర్, పిటిషన్‌లో బలం లేదని, అందువల్ల దానిని కొట్టి వేయాలని స్పీకర్ కోర్టును కోరుతూ తన అఫిడవిట్‌ను ముగించారు.

## బోధనలో నాణ్యత పెరగాలి

హైదరాబాద్,జనవరి28(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించు కోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉ న్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా



సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజీబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

## మొదటిరోజు ఐదు నామినేషన్లు..

పరకాల, జనవరి 28, (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో బుధ, గురు, శుక్రవారాలు నామినేషన్లు ప్రక్రియ పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ల కేంద్రంలో 7 నామినేషన్ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం మొదటి రోజు నామినేషన్లలో మందకోడిగా నామినేషన్ల ప్రక్రియ





కొనసాగింది. మొట్టమొదలు పరకాల 7వ వార్డుకు చెందిన నల్లెల అనిల్ కుమార్, 20 వ వార్డు పాలకుర్తి తిరుపతి, 16 వ వార్డు వీర్ల శంకర్, 18 వ వార్డు ఒంటేరు కోమల, 11వ వార్డు రాజభద్రయ్య నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా మొత్తం 5 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపి నామినేషన్లు గురువారం నుండి ప్రారంభం అవుతాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## 14 వ వార్డులో కొక్కిరాల దీప్తి రాకేష్ రావులను గెలిపించండి..

**పరకాల జనవరి 28 ప్రజాజ్యోతి..**

పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొక్కిరాల దీప్తి రాకేష్ రావులు వార్డు ఎన్నికల ఇన్చార్జి జాకీర్ ఆలీ





ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొక్కిరాల దీప్తి రాకేష్ రావులను అధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్, సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్సద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బియా బాని, పరదల వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి నాగరాజు, దగ్గు రాజేశ్వరరావు, ఎండి మంజుర్ అలీ, ఎండి ఖలీం, గందే అనిత, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

**మొదటిపేజీ తరువాయి..**

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థను మార్చి.. భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని.. సామాన్య ప్రజలకు ఒక చుట్టం లాంటిదిగా భూ భారతిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు. అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పటాన్‌చెరు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి అదనపు భారం పడకుండా సీఎస్ఆర్ ఫండ్ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులను రాజ్ పుష్ప సంస్థకు అప్పగించినట్లు వివరించారు. రాబోయే 6 నెలల్లో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పెద్దపల్లిలోనూ రాజ్ పుష్ప సంస్థ.. భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల మెయింటెనెన్స్‌ను ఐదేళ్ల పాటు సంబంధిత సంస్థలకే అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ÷వ్ స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఒకే ఎ÷-లాట్‌ఫాం ద్వారా భూమి సరిహద్దులు, వివరాలు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967